రసికలాల్ అండ్ కో
స్థాపితము ... మద్రాసు
లంగరు మార్కు సువాసనగల పన్నపొడి. అచ్చోటదొరుకును

# ఆంధ్రపత్రిక

దాతృ విశిష్ట దస్తూరి
వీణ స్నో సీరస్
శిశువులు ఆరోగ్యముగా నుండుటకు
ముఖ్యమైన వస్తువు దొరుకును

The Andhra Patrika, Madras. } Regd. No. M 1118 Vol. 35 No. 60 TUESDAY 1ST JUNE 1948 వెల ఒక అణా { Founder: K. Nageswara Rao

# ఈ వారంలో నైజాం సమస్య పరిష్కారం: అత్యంత సుముఖ పరిస్థితి

## గాంధిజీకి నోబెల్ శాంతిబహుమానం

### ఇవ్వవలెనని కార్డర్ కాచ్‌పూల్ సూచన

స్టట్‌గార్టు, మే 30: "1948 సం॥పు నోబెల్ శాంతి బహుమానమును గత జనవరి 30 తేదీన సాంతకుని రివాల్వరుకు బలియైన గాంధిమహాత్ముని కివ్వవలెను"అని నేడు కార్డర్ కాచ్‌పూల్‌గారు నేడిచ్చట సూచించిరి. ఈ మహాశయుడు బర్లిన్ క్వేకర్ ధర్మసంస్థ అధ్యక్షుడుగాను, యుద్ధ సమయమున రాత్రిపూట బాంబులు వేయు పద్ధతిని రద్దుచేయుట కేర్పరుపబడిన ఉప సంఘ కార్యదర్శిగాను వుండెను.

యుద్ధప్రతికూలవాదుల అంతర్జాతీయ సభ జర్మన్‌శాఖ వార్షికసమావేశ అంత్య దినములో మాట్లాడుచు కాచ్‌పూల్‌గారు మహాత్మునికి నోబెల్ శాంతి బహుమాన మొసంగవలెనని సూచించిరి. రెండు రోజులు జరిగిన ఈ జర్మనుశాఖవార్షిక సభకు ఐరోపాఖండమునందలి అనేక దేశముల ప్రతినిధులు వచ్చిరి. యుద్ధమును, యుద్ధసన్నాహములను నిరోధించు తీర్మానమును సభవారు గావించిరి.

## ఇండియా షరతులకు నవాబ్ అంగీకారం?

### సంస్థాన మంత్రులలో మజ్లీస్ సభ్యులు ప్రతిఘటిస్తున్నట్లు సూచన

### రక్షణ, రాకపోకసౌకర్యాలు, విదేశ వ్యవహారాలపై పదేళ్ల ఒప్పందమా?

హైదరాబాదు, మే 30: ఇండియా హైదరాబాదుల మధ్య పరిష్కారం కుదరటానికి పరిస్థితులు అత్యంత సుముఖంగా ఉన్నవనీ, ఈ వారంలోపుగానే పరిష్కారం కుదురుతుందనీ, విశ్వసనీయమైన వర్గాలద్వారా తెలుస్తున్నది. భారతప్రభుత్వం ప్రతిపాదించిన షరతులకు నిజాం నవాబు అంగీకరించేట్లు చేయాలని ప్రధానిలాయక్ ఆలీ కృషిచేస్తున్నట్లుకూడా ఇదేవర్గాలద్వారా తెలియవస్తున్నది. భారతప్రభుత్వ ప్రతిపాదనలోని ముఖ్యాంశాలకు సూత్రప్రాయంగా నిజాం నవాబు అంగీకరించినట్లు వినికిడి. కాని నిజాం మంత్రివర్గంలోని మజ్లీస్ సభ్యులు మాత్రం దీన్ని తీవ్రంగా ప్రతిఘటిస్తున్నారు.

మజ్లీస్‌వర్గాలు భారతప్రభుత్వ ప్రతిపాదనలో, బాధ్యతాయుత ప్రభుత్వ స్థాపన విషయంలోనూ తాత్కాలిక ప్రభుత్వంలో హిందూ ముస్లిముల ప్రాతినిధ్య నిష్పత్తి విషయంలోనూ, సాసనసభ ప్రజాపరిషత్తుల నిర్మాణమునకూ సంబంధించిన అంశాలపైనా ప్రతిఘటిస్తున్నారు. కాని ఈ భేదాభిప్రాయాలు, కొంత చర్చించినమీదట సులభంగా తొలగిపోగలవని ఇక్కడి రాజకీయ వర్గాలవారు భావిస్తున్నారు. ప్రస్తుతం కాశింరజ్వీ ఇండియాతో పరిష్కారం చేసుకొనటానికి ఎంతో సుముఖంగా వున్నాడని హిందూ, ముస్లిం వర్గాలవలన తెలుస్తున్నది. ప్రస్తుత నిజాం పరిపాలనలో ముస్లిములకు ఉన్న ప్రత్యేక సౌకర్యాలను తొలగించకుండా ఉంచటానికి ఇండియా అంగీకరిస్తే రజ్వీ తక్షణమే సమాధానానికి వస్తాడని తెలుస్తున్నది. మొత్తానికి మజ్లీస్ ప్రతిఘటన కొంతనిరాశను కలిగిస్తున్నదనే చెప్పవలెను.

ఇండియా ప్రభుత్వం తన ప్రతిపాదనలో, రక్షణ, రహదారి సౌకర్యాలు, విదేశాంగ వ్యవహారాల శాఖను నిజాం తమకు 10 సం॥ పాటు అప్పగించాలని కోరినట్లు తెలుస్తున్నది. కాని ఈసారి ఆంతరంగిక వ్యవహారాల్లోకూడా ఇండియా ప్రభుత్వం కొన్ని షరతులను పెడుతున్నది. సంస్థానం ఇండియన్ యూనియన్లో చేరేదీ లేదీ జనవాక్యాన్ని పట్టి నిర్ధారించవలెననీ, బాధ్యతాయుత ప్రభుత్వస్థాపనకు అంగీకరించవలెననీ, తాత్కాలిక ప్రభుత్వంలోనూ, శాసనసభలోనూ హిందువులు 60 వంతులూ, ముస్లిములు 40 వంతులూ ఉండాలనీ, భారతప్రభుత్వం నిజాం ప్రభుత్వమును కోరినట్లు తెలుస్తున్నది. హిందువులు 60 వంతులలోనే నిమ్నజాతులుకూడా చేర్చబడతారు.

### రజాకార్ల భవిష్యత్తు

కాని ఈ సంప్రదింపులలో రజాకార్ సంస్థ నిషేధం అడుగనపడుతున్నది. ఈ అంశాన్ని హిందువులు, ముస్లింలు 60, 40 నిష్పత్తిమీద ఏర్పరిచే తాత్కాలిక ప్రభుత్వ నిర్ణయానికి వదిలివేయబడేట్లు కనిపిస్తున్నది. ఈ ఒక్క అంశంమీద పరిష్కారం భగ్నం కావటం భారతప్రభుత్వానికి కానీ, ఇత్తేహాదుల్ ముజ్లీస్‌కు కానీ ఇష్టం లేదు.

ఈ మధ్యనే ప్రధాని లాయక్ ఆలీ భారతప్రతినిధి మున్షీగారిని విందుకు ఆహ్వానించటమూ, భారతప్రభుత్వ సంస్థాన శాఖా కార్యదర్శి వి. పి. మీనన్ హైదరాబాద్‌కు రావలెనని నిశ్చయించుకొనటం, ఈ సమస్య పరిష్కారమవుతుందన్న ఆశలను కల్పిస్తున్నదని ఇక్కడ అభిప్రాయపడుతున్నారు.

భారతప్రభుత్వం ఈ క్రింది షరతులను కూడా విధించినది.

1) హిందువులకు 60 వంతులు, ముస్లిములకు 40 వంతులు, గా తాత్కాలిక ప్రభుత్వం, శాసనసభ, ప్రజాపరిషత్తులలో స్థానాలు ఉండవలెను.

2) సంస్థాన శాంతిభద్రతల మంత్రి పదవిని ముస్లిమేతరునికే ఇవ్వవలెను. మిగిలిన శాఖల విషయమై ఆ పట్టింపు లేదు. (కాని 60, 40 నామాషాను అనుసరించవలెను.)

3) నిమ్నజాతి ప్రతినిధిని నిజాంకానీ, రజ్వీకానీ నామినేట్ చేయరాదు.

4) 1949 జనవరి 1-వ తేదీకి నిజాము ప్రజాపరిషత్తును 60, 40 నామాషామీద ఎన్నికలద్వారా ఏర్పరచవలెను.

5) తన సంస్థానంలో శాంతిభద్రతలను నెలకొల్పటంలో నిజాం నవాబు భారతప్రభుత్వ సహాయ్యమును తప్పనిసరిగా తీసుకోవలెను.

6) రక్షణ, రహదారి సౌకర్యాలు, విదేశాంగ వ్యవహారాలు అనే మూడు విషయాలను నిజాము ఇండియా అధీనం చేయవలెను.

ఈ చివరఅంశంలో చెప్పిన మూడు విషయాలమీదనూ, తన సంస్థాన ఆంతరంగిక వ్యవహారాలకు సంబంధించి నంతవరకూ, తనకేర్పాటు అధికారాలుండాలని నిజాముకోరటంఒకవివాదకారణం కావచ్చును. ఆ మూడు అంశాలలోనూ నిజాముకు ఎటువంటి అధికారమూ ఉండకూడదని భారతప్రభుత్వం పట్టుపడుతున్నది. ఈ విషయమై భారతఅధినివేశశాసనసభకుగల అధికారాల్లో కొన్నిమార్పులు చేయవలెనని సూచించబడినది. కాని ఈ సమస్య విషయమై యదార్థపరిస్థితులు పండితులెవ్వరూ ఉదకమండలంనుండి తిరిగి వచ్చినప్పుడు (ఈ వారం చివర) బయటికి రాగలవు.

చెన్నపురి కార్పొరేషన్‌వారు స్థాపించిన అశోక విహార్ అను ఆరోగ్య కేంద్ర ప్రారంభోత్సవమును గవర్నరు సతి శనివారం జరిపెను.

## ఏ పేరుతో పిలిచినా నైజాం భవిష్యత్తు ఇండియాతోనే

### ముస్లింలకు 40, హిందువులకు 60 స్థానాల వంతున పంపిణీ?

### భారత ప్రభుత్వ సహాయంతో సంస్థానంలో శాంతి

### భద్రతల రక్షణ: ఇండియా పెట్టిన షరతుల వివరణ

(ఆంధ్రపత్రిక విలేఖరి)

న్యూఢిల్లీ, మే 30: క్రిందటివారం భారతప్రభుత్వం నిజాం ప్రధానికి అందచేసిన షరతులను నిజాం నవాబు అంగీకరిస్తే, హైదరాబాదుసమస్య పరిష్కారం కాగలదు. నిజాం ఏ పేరుపెట్టి పిలుచుకున్నా, క్రియకు హైదరాబాదు ఇండియన్ యూనియన్లోనే చేరాలనీ, బాధ్యతాయుత ప్రభుత్వాన్ని వెంటనే నెలకొల్పాలనీ, హిందువులకు ముస్లిములకు సమానప్రాతినిధ్యం పనికిరాదనీ, భారతప్రభుత్వం స్పష్టంచేసినట్లు తెలుస్తున్నది. కాని ప్రస్తుత పరిస్థితులు ననుసరించి, తాత్కాలికంగా ముస్లిములకు కొన్ని ప్రత్యేకసౌకర్యాల నివ్వటానికి భారతప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని తెలుస్తున్నది.

## జూన్ 3-న ఇత్తేహాద్ ముస్లిమీన్ సలహాసంఘ ప్రత్యేక సమావేశం

### సంస్థాన రాజకీయ పరిస్థితిపై చర్చ: కాశింరజ్వీ ఉపన్యసిస్తాడట

హైదరాబాద్, మే 30: నైజాం ఇత్తేహాద్ ముస్లిమీన్ నాయకుడు కాశిం రజ్వీ, మజలీస్ సలహాసంఘ ప్రత్యేక సమావేశాన్ని జూన్ 3వ తేదీ సాయంత్రం 5 గంటలకు జరుపబోతున్నాడు. ఈ సలహాసంఘంలో పనిచేసిన పాతసభ్యులకు, కొత్తగా పనిచేస్తున్న సభ్యులకు కూడా ఆహ్వానాలు వెళ్ళినవి. ఈ పాత కొత్త సభ్యులు నైజాంసంస్థాన ప్రస్తుత రాజకీయపరిస్థితిపై సరించి విడివిడిగా సమావేశమై చర్చిస్తారు. ఉభయ సమావేశాలలోనూ కాశిం రజ్వీ ఉపన్యసిస్తాడని తెలుస్తున్నది.

జూన్ 3వ తేదీ ఉదయం మజ్లీస్ కార్యవర్గసమావేశం జరుగుతుంది. అందులోనూ ఇదేవిషయాన్ని చర్చిస్తారు.

భారతప్రభుత్వం ప్రధాని లాయక్ ఆలీద్వారా హైదరాబాద్ సమస్యా పరిష్కారానికి పంపిన ప్రత్యామ్నాయ ప్రతిపాదనలపై మజ్లీస్ సలహాసంఘం చర్చించి ఒక నిర్ణయానికి వస్తుందని నమ్మకంగా తెలుస్తున్నది.

## నైజాం గస్తీపోలీసు రైలుబండి బోల్తా

హైదరాబాద్, మే 30: రైలుమార్గాల మీద విధ్వంసకచర్యలు జరగకుండా చూసేనిమిత్తం, నిజాం పోలీసులు గస్తీ తిరుగుతున్న ప్రత్యేకరైలుబండి నిన్న రాత్రి 11 గంటలకు కాజీపేట-డోర్నకల్ మార్గంలో ఒకవంతెనదగ్గర బోల్తాకొట్టింది. ఈ సంఘటన నేకొండ-కేశముద్రం స్టేషన్‌ల మధ్యవున్న, ఒకవంతెనదగ్గర జరిగినది.

రైలుపట్టాలనుకలిపిబిగించే ఇనుపబద్దీలను రెండుపట్టాల మేకులనూ ఊడదీయటం వలన ఈప్రమాదం సంభవించినది. ఉదయం 6 గంటలకు రైలుపెట్టెలను లేవనెత్తి పట్టాలమీద నిలపటం, రైలుమార్గాన్ని బాగుచేయటం జరిగినది. అందువలన వాడీ-బెజవాడ ఎక్స్‌ప్రెస్ 7 గం॥ఆలస్యమైంది.

### దోపిడీదారుల అరెస్టు

హైదరాబాదు, మే 30: కిందటి మంగళవారం నికింద్రాబాద్ బీగంపేటలో వి. లింగయ్య అనే వ్యక్తిఇంటిమీద దోపిడీ జరిపినవారిలో 19 మందిని నిజాం పోలీసులు అరెస్టుచేశారు. పోలీసులు ఆ ఇంటి యజమానిని కారులో పరదావనకకూర్చోపెట్టి అఫ్ఘనగర్‌కు పదిమైళ్ల దూరంలో వున్న ఒకగ్రామానికి తీసుకునివెళ్లారు. ఇక్కడాయన కొందరు దోపిడీదార్లను గుర్తించాడు. వారిని, వారివలన మరికొందరినీ అరెస్టుచేయగా, పోయిన ఇనప్పెట్టె గ్రామఫోను, మరికొన్ని ఇతరవస్తువులు దొరికినవి.

## యూదు రాజధానికి 5 మైళ్లలో ఇరాకీ సైన్యం?

### పాలస్తీనాలో తీవ్రయుద్ధం: సమితి ఆదేశంపై అరబ్ చర్చ

లండన్, మే 31: ఇరాకీసాయుధసైన్యాలు యూదురాజధాని టెల్‌అవీవ్‌కు 5 మైళ్లదూరానికి తోసుకొనివచ్చినట్లు ఒక బాగ్దాద్‌వార్త తెలియజేస్తున్నది. ఇరాకీసైన్యం నగరంమీదికి విజృంభిస్తున్నదనీ, దారిలోవున్న యూదు గ్రామం కోల్ నుధ్వంసంచేసినదనీ, ఆవార్త ప్రకటిస్తున్నది. ఈ సైన్యం ఉత్తరదిక్కునుండి టెల్‌అవీవ్ మీదకు వస్తున్నది.

ఆగ్నేయదిక్కునుండి వస్తున్నట్రాన్స్‌జోర్డన్ సైన్యం, టెల్‌అవీవ్‌కు 13 మైళ్ల లోఉన్నరామ్లే, లిడ్డాలనుశోరుకున్నదని, కొంచంముందుగా ఒకవార్తవచ్చినది. ఈజిప్టుసైన్యాలు టెల్‌అవీవ్‌కు దక్షిణంగా 28 మైళ్లలోవున్నవి. యూదులు ఉత్తరరంగంలో ఎదురుదాడులను జరిపి సిరియా, లెబనాన్ సైనికస్థావరాలను పట్టుకున్నారు. జెరూసలెంకు సప్లయిలు నందించవలెననే ఉద్దేశంతో జెరూసలేం-టెల్ ఎవీల్‌రోడ్డుమీద ఉన్న లాట్రున్ దగ్గర భీకరయుద్ధం చేస్తున్నారు.

### భద్రతామండలి తాఖీదు

ఒకవారంరోజులపాటు పాలస్తీనాలోని ఉభయపక్షాలూ యుద్ధాన్ని విరమించవలెనని భద్రతామండలి పంపిన తాఖీదుకు జూన్ 1వ తేదీ రాత్రి 10 గంటలలోగా, ఇరుపక్షాలూ తమ సమ్మతిని సూచించవలసివున్నది. ఈ గడువు ఒక చెంపన ముగిసిపోతుండగా, అరబ్‌సైన్యాలుమరొక పక్కన టెల్‌అవీవ్, జెరూసలెంలమీదికి విజృంభిస్తున్నవి. టెల్ ఎవీవ్‌లోని ఒక యూదు ప్రభుత్వోద్యోగి, తాఖీదు వివరాలు తమకింకా అందలేదని అన్నాడు:

కెయిరో వర్గాలనుబట్టి అరబ్ లీగు రాజకీయకమిటీ, ట్రాన్స్‌జోర్డన్ రాజధాని అమ్మన్ లో, భద్రతామండలి తాఖీదు విషయమై చర్చిస్తుందని తెలుస్తున్నది. పాలస్తీనా మధ్యవర్తిగా ఐక్యరాజ్యసమితిచే నియమింపబడిన కౌంట్ ఫోల్క్ బెర్నాడోట్ (స్వీడిష్ రెడ్‌క్రాస్ అధిపతి) నిన్న ఈ తాఖీదు విషయమై అరబ్ లీగు కార్యదర్శి అజాంపాషాతో కెయిరోలో చర్చించాడు. ఈజిప్టు అధికారులతో తాను జరిపిన సంప్రదింపులు జయప్రదంగానే వున్నవని ఇతడు తెలియజేశాడు.

### విషవాయు ప్రయోగం?

జెరూసలెంపై అరబ్ ధాటి మరీ ఎక్కువ అయినది. నగరాన్ని కాల్చివేసే నిమిత్తం అరబ్బులు చిచ్చుబాంబులను ప్రయోగిస్తున్నారనీ, అరబ్బులు జెరూసలెం నగరంమీద ఇరాకీ విమానదళం విషవాయు ప్రయోగం చేయటానికి నిర్ణయమైనదనీ, యూదులు ప్రకటించారు. అరబ్ సైన్యాధిపతి ఉత్తరపు నొకదానిని యూదులు పట్టుకున్నప్పుడు ఈ విషయం తెలిసినది. అరబ్బులు విషవాయువును ప్రయోగిస్తున్నారంటే ఆ బాధ్యత ఒక్క అరబ్బులదేకాదనీ, బ్రిటన్ కూడా దానికి జవాబుదారీ వహించవలసి వుంటుందనీ ఒక యూదు ప్రభుత్వోద్యోగి హెచ్చరించాడు.

బ్రిటన్ అరబ్బుదేశాలకు ఆయుధాలను సప్లయి చేస్తున్నది. అంతేకాక ట్రాన్స్‌జోర్డన్‌నేనాని గ్లబ్ 'పాషా' ఒక బ్రిటిష్ వ్యక్తి. ఇతడే జెరూసలేం యుద్ధాన్ని నడిపిస్తున్నాడు. ఇతడేకాక మరిఇద్దరు బ్రిటిషుఉద్యోగులుకూడా అరబ్ సైన్యాలను నడుపుతున్నారు. అందువలన విషవాయుప్రయోగం జరిగితే బ్రిటన్ బాధ్యత వహించవలసి ఉంటుందని యూదుఉద్యోగి హెచ్చరించాడు.

### బ్రిటిషు ప్రకటన

బ్రిటిష్ సైన్యంలోనుండి ట్రాన్స్‌జోర్డన్ సైన్యానికి అరువుగాఇచ్చిన బ్రిటిష్ ఉద్యోగులనందరినీ ఈవేళ అర్ధరాత్రినుండీ బ్రిటన్ ఉపసంహరించుకుంటుందని ఈవేళ అమ్మన్‌లో తెలిసినది.

### యుద్ధపరిస్థితి

పాలస్తీనా వివిధరంగాల్లోనూ, యుద్ధపరిస్థితి ఈకింద సంగ్రహించబడినది:

దక్షిణరంగం: టెల్‌ఎవీవ్‌కు 28 మైళ్ళలోవున్న ఇస్దూద్‌ను ఆక్రమించుకున్నామని ఈజిప్టుసైన్యం ప్రకటించినది. అరబ్బులమీద యూదువిమాన, సైనికదళాలు ఎదురుదాడులు జరిపినవనీ, ఈజిప్టుసైనికసమూహాలమీద బెబ్బతీసినవనీ యూదులు ప్రకటించారు.

మధ్యరంగం: జెరూసలేంలోఉన్న యూదులమీద అరబ్ భీరంపులు తీవ్రంగా కాల్పులు జరుపుతున్నవి. యూదులు తమ నీటిసప్లయి స్థానమైన రాజ్ ఎల్ ఐన్‌ను ఆక్రమించుకున్నారు. టెల్‌ఎవీవ్ నుండి ఇక్కడికి సప్లయిలను తెచ్చేవుద్దేశంతో యూదులు లాట్రున్‌వద్ద భీకర పోరాటం జరుపుతున్నారు.

ట్రాన్స్‌జోర్డాన్‌సైన్యం లిడ్డా, రామ్లేలను (టెల్‌ఎవీవ్‌కు 13 మైళ్లు) సమీపించినట్లు ప్రకటించినది.

ఉత్తరరంగం:-యూదు సైన్యాలు ఎదురుదాడిని జరిపి మలకివద్ద ఒక అరబ్ సైన్యాన్ని పట్టుకున్నవి. యూదులు రెండు సిరియన్ స్థావరాలను నాశనం చేసినవి.

జోర్డాన్‌లోయ: జోర్డాన్ లోయలోని టెల్‌ఎల్‌కస్సాన్ అనే గ్రామాన్ని భీరంపులతో కాల్చివేశామని యూదులు ప్రకటించారు.

## టెండరు నోటీసు

ఏలూరు మునిసిపాలిటి

ఇందుమూలమున తెలియపరచునదేమనగా, కృష్ణా కెనాల్ డిస్టిబ్యూటరీ రోడ్ (పార్టు) (రు. 61,800/-) (2) టాంక్ బండ్ రోడ్ (పార్టు.) (రు. 35,000/-)లను నిమెంటు కాంక్రీటుచేయుటకు ఇంజనీరింగు పరముల నుండి. అనుభవముగలిగిన కంట్రాక్టర్లనుండి 16-6-48 తేది సాయంత్రం 3 గంటలలోగా సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

టెండరు 1 కి రు. 5/- చెల్లించినచో టెండరు ఫారము. టెండరునోటీసు, స్పెసిఫికేషనులు సప్లయి చేయబడును.

మునిసిపల్ ఆఫీసు, ఏలూరు. తేది 14 మే 1948

జి. విశ్వేశ్వరరెడ్డి, కమిషనరు.

## టెండరు

"ఆర్కోణంవద్ద స్టాఫ్ (72 యూనిట్లుకు) క్వార్టర్ల కట్టుట"కు టెండర్లు తీసుకొనుట ఆఖరు తేది ముందుగా నిర్ణయించబడిన 28-5-1948 తేదినుండి 14-6-1948 తేది సోమవారము మధ్యాహ్నము 12 గంటల వరకు విస్తరింపబడినది.

చీఫ్ ఇంజనీరు, ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే, మద్రాసు.

## ప్రకటన

రెడి స్టాకులనుండి రోజిన్, టర్పెంటయిన్ కొనుడు. ముందు అమ్మకమునకు లోబడి రోజిన్ 'N' cwt 1-కి రు 67/10 f.o.r. కలకత్తా. అన్ని ఆర్డర్లు 25% అడ్వాన్సుతో పంపవలయును.

Hindusthan Gas Company Ltd.
8, Royal Exchange Place,
Calcutta. Gram. "ROSINTUR"

## వేలం నోటీసు

శ్రీ విజయనగరం యస్టేటు కోటిపల్లి తాలూకా వరతాకు లంకలు శిస్తు 1948 సం. జూన్ నెల 6-వ తేది లగాయతు కోటిపల్లి పట్టణములో శ్రీ యస్టేట్ దాన విహారంగదుగా వేలము ప్రతిరోజు మధ్యాహ్నము వేయబడును. కావలయు భోగస్థులు కోటిపల్లి యస్టేటు గారికి వ్రాయవలెను.

పి. రామచంద్రరావు, దివాన్.
23-5-48.

## ఈస్టు ఇండియన్ రైల్వే బెంగాల్ నాగపూర్ రైల్వే

హౌరా నుండి బయలుదేరు ట్రెయినులలో బర్తుల రిజర్వేషను

హౌరానుండి బయలుదేరు ట్రెయినులలో బర్తుల రిజర్వేషను ఈస్టిండియన్ రైల్వేకు నెం 6 ఫెయిర్లీ ప్లేస్‌వద్దను, బెంగాల్ నాగపూర్ రైల్వేకు ఎస్ప్లనేడ్ మాన్షన్సువద్దను జరుగునని ప్రజలకు తిరిగి తెలియజేయడమయినది.

కనుక యీ విషయములో దరఖాస్తులు అసిస్టంటు యాత్రీకుల పెంటెంటు, (రిజర్వేషను) ఇ. ఐ. రైల్వే హౌస్, కలకత్తా వారికిని, సూపరింటెండెంటు, ఎస్ప్లనేడ్ మాన్షన్సు బుకింగు ఆఫీసు, కలకత్తావారికిని క్రమముగా ఇ. ఐ. మరియు బి. ఎన్. రైల్వేల విషయములో పంపవలయును గాని హౌరాలో ఏ అధికారికి గాను.

చీఫ్ ఆపరేటింగు సూపరింటెండెంటు
ఇ. ఐ. ఆర్.
ట్రాన్స్‌పోర్టేషన్ మేనేజరు
బి. ఎన్. ఆర్.

## మనవి

పిల్లలకు ఏదేని బాధ కలిగినపుడు ఏ మందూ నీయకుండ. జె. రత్నయ్య. డిపోవారి స్పెషల్ హానిస్ నిచ్చి దాని గుణమున గల్గిన క్షేమానందమును బంధు, స్నేహితులకు తెలిపిన దేశీయవైద్యము వృద్ధిరించినవారగుదురు. మందులపాపు లంకె గాక అన్ని అంగళ్ళలోను 1. 4ఆ. 8 బొన్నులిచ్చి మీరు నైజులా విక్రయింతురు.

ఏజంట్సు: వి.యస్. నారాయణసన్సు, హెడ్డాఫీసు: కాకినాడ.

## అమ్మకము

మావద్ద ఎక్సుపెల్లర్లు వాటి విడి భాగములు, టూల్సు సామానులు, ధాన్యం జల్లెడవారులు చక్కని జల్లెడలకు, డిక్కార్టికేటరులకు, జల్లెడకాపులకు జల్లెడలు, (పెంకులు, కాటన్, రబ్బరు) నీటి పంపులు, పంపు సామానులు, బాలింగ్ ప్లేటింగ్ మెషిన్లు సరసమైన ధరలకు కొరకును.

ఈశ్వర ట్రేడింగు కంపెనీ, బెజవాడ.

# స్వరాజ్యపరిపాలన: అవినీతి వర్తన

## నివారణ మార్గాలను గూర్చి డా॥ పట్టాభి వివరణ

చెన్నపట్నం, మే 31: డా॥ భోగరాజు పట్టాభిసీతారామయ్యగారు నిన్న సాయంత్రం మైలాపూరు వై. ఎం. ఐ. ఏ లో 'క్విట్ ఇండియా' తదనంతర స్వరాజ్య పరిపాలనలనుగూర్చి మాటలాడుచూ మనదేశమునందు అవినీతి ప్రబలినదనియు, అది ప్రజలదగ్గరే ప్రారంభమైనందున వారే దాన్ని తుంచివేసి నిగ్రహంతో మెలగవలెననిరి. స్వరాజ్యం నిజమైన ప్రజారాజ్యం కావాలనంటే భాషారాష్ట్ర నిర్మాణము అవశ్యకమనిరి.

డా॥ పట్టాభిగారు తొలుత బ్రిటిషువారు మనలను వదలినా ఇంగ్లీషుభాషను మనం వదలిపెట్టుటలేదనియు, బ్రిటిషువారు బాహ్యంగా వదలినా, వారు నిజముగా వదలిపెట్టినారేమో తర్కించి చూచుకొనవలెననిరి. హిందూస్థానీ మన దేశభాష కావలెననియు, అది రానిచో ఉత్తరాదికి పోయినప్పుడు కాని, దేశపరిపాలనలో కాని, రాజకీయములందుగాని దక్షిణాదివారు వట్టి బ్రాహ్మణమానం, భజగోవిందం కాగలరనిరి.

భారతదేశ పరిపాలనావిధానమును తెలుపుచు కేంద్రమునందు రాష్ట్రములందు మంత్రులు ఏవిధముగా పరిపాలన నడపుచున్నది వివరించి. ఏ వ్యవహారము గాని కనీసము ముగ్గురు మంత్రులైనా సంబంధించి ఉండునని యియు, అదిగాక ప్రతిమంత్రిదగ్గర ఉండే సిబ్బందిలోంచి ఏడుకొండలు ఎక్కినట్లు ఏడుకొండలు దిగినట్లు ప్రతికార్యమూ ఆలస్యమయి తుదకు పనిమాత్రమూ అగుట కనిపించదనిరి. స్వరాజ్యము వచ్చినప్పటినుంచి అణుమాత్రముగాని, భాషామాత్రంగా గాని, ఈ వ్యవహారంలో మార్పు కనిపించడం లేదు. యథాతథంగానేఉన్నది. మంత్రులు అనుభవరహితులు. అందువల్ల ఏ విధంగా దాన్ని మరమ్మతు చెయ్యాలో తెలుసుకొనలేకున్నారు. సెక్రటరులు చూపించే నిబంధనలకు మారుచెప్పలేక నిరుత్తరులగుచున్నారు. దేశానికి ఏమైనా పనిజరగవలెనంటే మంత్రి సెక్రటేరియట్‌లోకి అడుగుపెట్టేముందే ఈనిబంధనలనే ఇనుపకంపను భేదించుకుపోవలెను. అందుకు ఎంతోశక్తిసామర్థ్యమూ, ధైర్యమూ, ఉపజ్ఞ ఉండాలి. అది మనవారికి కనిపించదు. యత్కించిత్ ఆస్తఉన్నా వ్యవధిఏది? ఇట్టి సాహసిక కార్యానికి ఎవరూ పూనుకోజనిరి.

### మంత్రులకు కావలసింది లోకజ్ఞానం

బ్రిటిషువారు అన్నరోజుకంటె ముందుగానే వదలి వెళ్లిపోయారు. అది మనమేలు నుద్దేశించినటుకు కాదు. అకస్మాత్తుగా వదలిపోతే మనపరిపాలన స్తంభించిపోవలెనని వారిసంకల్పం. బ్రిటిషువాళ్ళు తీరాపోయేసరికి ఆ ఉద్యోగాలు నిర్వహించడానికి అనుభవజ్ఞులైనవారు తక్కువయ్యారు. వెయ్యి జీతం తీసుకొనేవారికి నాల్గు వేలదాకా జీతంపుచ్చుకొనే ఉద్యోగాలు ప్రమోషన్లు వచ్చేసినయి. డిపార్టుమెంటుల తంతు ఆలస్యకారకమూ, ఖర్చుకు కారణము. వీటిని సరిచేసి, వీటిలోనూత్న జీవాన్ని పోయడం ఎల్లాఅన్నది సమస్య. అదివరకు సెక్రటరీ చేసినవాడే మెంబరయ్యేవాడు. కోడలూ ఒక అత్తఅయినట్లు, అదంతా ఐ. సి. ఎస్. వ్యవహారం. ఇప్పుడు మెంబరు అంటే మంత్రికి అర్థత యు. పి. సి. అంటే అన్ పాస్‌డ్ క్యాండిడేట్ అని (నవ్వు) డిపార్టుమెంటుల పని తెలియకపోవడం అర్థత! ఒక ఇంజనీరును ఇంజనీరింగుశాఖకు మంత్రిగా వేస్తేనూ, డాక్టర్లు వైద్యశాఖకు మంత్రిగా వేస్తేనూ అయా శాఖాధిపతులతో జుట్లు జుట్లూ పట్టుకోవడానికి సిద్ధమవుతారు. కనుక మంత్రికి కావలసింది లోకజ్ఞానం. కొంత అజ్ఞానం. వివేకం, అనుభవం. త్వరగా నిర్ణయానికి వచ్చే చురుకు, వివాదగ్రస్తమైన విషయాలు ఎదుటపెట్టినప్పుడు సహేతుకమయిన నిర్ణయానికి వచ్చే సత్తా వుండాలి. మంత్రి ఉద్యోగానికితప్ప మిగతా ఉద్యోగాలన్నిటికి సర్వీసుకమిషను వున్నది. ఇప్పుడు సెక్రటరీవేరు, మంత్రివేరు. నేనక సెక్రటరీయే మంత్రి అయినందువల్ల ఆనపాట్లు, వ్యవహారలక్షణం తెలిసేది. ఇప్పుడు 'రొటీన్'లో పడి మంత్రులు నలిగిపోతున్నారు. ఉదయం 8 గంటలకు పోతారు. రాత్రి 8 గంటలదాకా కూర్చుంటారు. ఖద్దరులాల్చీవాళ్ళు వచ్చి తలుపుతోసుకుని మంత్రుల గదులనిండా మేడపైనా, బల్లపైనా కూర్చుంటారు. వెనకటివలె సెక్రటేరియట్ గర్భగుడికాలేదు. జస్టిస్‌పార్టీ మంత్రులయితే 11 గం॥ 10 కు వచ్చి, 20 నిముషాల్లో ఎవరికి ఉద్యోగాలు ఇయ్యాలో, ఎవరికి కంట్రాక్టు లివ్వాలో సెక్రటరీతో సంప్రదించి, ఇట్లా చెయ్యమని చెప్పివెళ్ళిపోయేవారు. బంగ్లాలు చేరులో మంత్రి-మంత్రులోనూ బాధటుపడటంలోనూ అనుభవం వచ్చిందిగాని ఒకవిషయాన్ని కూలంకషంగా అధ్యయనంచేసి తరచిచూచింది లేదు. అందువల్ల డిపార్టుమెంటు చెప్పిందే వేదము అవుతోంది. వివరాలు తెలిస్తేకప్పవాళ్ళు చెప్పే ఆటంకాలను ఛాటటం కష్టం.

డొమినియన్ అసెంబ్లీలో కోతతీర్మానంపై మంత్రులనుగూర్చి నేను మాట్లాడవలసివచ్చింది. నేను ఒక శాసనసభ్యుడనైదామని నేననుకోలేదు. రాజ్యాంగపరిషత్తు డొమినియన్ పార్లమెంటుగా మారినందువల్ల ఆ అవసరం పట్టింది. ఆసభలో 320 మంది సభ్యులుంటే సగటు హాజరు పట్టీ 33 (నవ్వు) నేను ఉపప్రశ్నలు వెయ్యడమే తప్ప ఇంతవరకు ఒక్కప్రశ్న వెయ్యలేదు. ఎవరో రాకపోతే కోతతీర్మానంపై నేను మాటలాడవలసి వచ్చింది. 16 గురు మంత్రులు ఉంటే 12 గురికి పోర్టుఫోలియోలు పంచేసి మిగతా నల్గురిని రిజర్వు మంత్రులుగా ఉంచమన్నాను.

16 గురు ఉన్నప్పుడు ఎవరోసుస్తీ పడటమో, ఏతోకార్యాంతరాలవల్ల పని ఉంటుంది. అందువల్ల ఈ రిజర్వు మంత్రులు అప్పుడు, మామూలుగా అనుసంధానకర్తలుగాను పని త్వరగా తేలిపోయేట్లు సహాయపడవచ్చు. ఏ రోజు వ్యవహారాలు ఆరోజు ఆ విధంగా తేల్చుకుంటూంటే కొత్తగవర్నమెంటు, వస్తుంది.

### "కొత్తఇంజన్లకు పాతపెట్టెలు"

సెంట్రల్ సెక్రటేరియట్‌లోకి జడితే 50 వేలమంది గుమాస్తాలు 18 వేలమంది చౌకీదార్లు ఉన్నారు. అదొక మహానగరం. పెద్దరగడ అయ్యాక యుద్ధానంతరం 18 వేలమంది 15 వేలదాకా వారిసంఖ్య తగ్గించారు. సెక్రటేరియట్‌లో ఎక్కడ ఏం జరుగుతోందో కనుక్కోవడం కష్టం, కొత్తఇంజన్లకు పాత పెట్టెలు తగిలించినట్లుగా ఉంది. పరిపాలనా నిబంధనలు మారాలని నేనుచెప్పగా ఇన్నాళ్లకు గోపాలస్వామి అయ్యంగారిని అందుకు నియమించామన్నారు. సెక్రటేరియట్‌లో ఎక్కడ ఏమిఉన్నదో పటానిన్న తయారు చెయ్యమంటే అది శత్రువులపాలు చిక్కుతుందనీ అందువల్ల ఆచరణ సాధ్యం గావదని నాకో సమాధానం పంపించారు. ప్రజాస్వామ్యం పాశ్చాత్యదేశాల్లో మంచి శిక్షణ ఉన్నందువల్ల బాగా వారికి అర్థంచేసుకోవచ్చు. మనకు ఖర్చు, దుర్వర్తన రెండూ అది తీసుకువచ్చింది. నియంతృత్వమైతేఒకపని తలుచుకుంటే తక్షణమే చెయ్యవచ్చు. ప్రజాస్వామ్యమంటే 5 కోట్లమందీ 5 కోట్ల కళాలూ, 5 కోట్ల సిగాబుద్ధు పుచ్చుకు పనిచెయ్యాలి. సౌకర్యం కోసం 12 గురి మంత్రులని పెట్టుకున్నాము. ఈ 12 గురు 215 మందిలోనూ మెజారిటీ సభ్యులను తమ వెంటను ఉంచుకొన్నందువల్ల పరిపాలన నడవగల్గుతున్నారు. వీరిని చీఫ్‌విప్ కొరడా పుచ్చుకు నడిపిస్తూ ఉంటాడు. మోటారుకారు పక్కన తిరిగేటప్పుడు కొయ్యదీపం పైకిలేచినట్లు వీడిపని. మెజారిటీకి ఒక రకం శిక్షణ ఒకరకం శీలమూ ఉండవు. రకరకాలుగా ఉంటుంది. వారికి వచ్చే రూ 150 తోనూ ఇంటిదగ్గర కుటుంబాలను పరుపుకుని నాల్గుసార్లు సెక్రటేరియట్‌కు కార్లలోవెళ్లి, ఇష్టం వచ్చినట్లు తిరగటానికి ఇచ్చే రూ 3 ల అలవెన్సు సరిపోతుందా? శాసనసభ్యులకు ఉచ్చనీచాలేక కాదు. ఒకడు లైసెన్సు అడుగుతాడు. ఒకడు పర్మిటు అడుగుతాడు. అక్రమమైన పని చేయించమని మరొకడు అడుగుతాడు. ప్రజాస్వామ్యమంటే దుర్వర్తనకు అనితి పర్యాయపదమైంది. ఆమెరికా అధ్యక్షుడు నాల్గుఎళ్లకోసారి మారినపుడు 40 లక్షల ఉద్యోగాలు మారుతూ ఉంటాయి. జడ్జీలు మారుతూ ఉంటారు. ఇల్లా మారుతూఉంటే మరి ఆకాస్తకాలంలో దీపంఉండగానే ఇల్లు చక్కబెట్టుకోపోతేవాడెమైపోతాడు. ప్రజాస్వామ్యంఅనీతికిపర్యాయపదం అయిందంటే ప్రజాస్వామ్యాన్ని ధిక్కరించి త్రోసిపారెయ్యండని నేను చెప్పడానికికాదు. మనలో ఉండేలోటుపాట్లుచూసుకొని అంతర్వీక్షణచేసుకోమంటున్నాను. చక్కని ముసుగులోపల వ్యవహారం ఎంతగందాలంగా ఉందో చూడమంటున్నాను. చేతిలో మెజారిటీఉన్నపుడు ఏదియుక్తమో, ఏదిఅయుక్తమో తెలియదు. ఇప్పుడు సెంట్రల్ సెక్రటేరియట్‌కుఎడితే దక్షిణాదివాళ్లు ఎక్కువ. మద్రాసు సెక్రటేరియట్‌లో తెలుగువాళ్లు తక్కువ. అందువల్ల ఆ సెక్రటేరియట్‌లో దక్షిణాదివాళ్లకో నిబంధనలు. ఉత్తరాదివాళ్లకో నిబంధనలు. మద్రాసు సెక్రటేరియట్లో 409 గురు ఆఫీసర్లలో 9 గురు తెలుగు ఆఫీసర్లుఉన్నారంటే తెనుగువాడికి న్యాయం జరుగుతుందని ఎవరైనా అనగలడా? ఇతరులుతే ఇష్టాలు, కోరికలు, పెట్లమీదకు ఇల్లమీదకు ఎక్కడికి కోరితే అక్కడికివచ్చి కూర్చుంటాయి. ఇదంతా సరిగ్గా నిర్వహించాలి. సిబ్బందిలో తగ్గింపువస్తే తగ్గించడానికి వేసినవాడే నాకు బంగ్లువుకాబట్టి ఉండాలి. కీడు ఉంటేనేగదు అంటాడు. మానవ కారుణ్యానికి ఆర్థిక సాధ్యాసాధ్యానికి,

### ఓటరులు శాసనసభా సభ్యులను బాధపెట్టరాదు

శాసనసభ్యులు కొన్ని అకార్యాలు చేయిస్తున్నారంటే ఓటర్లు చేయిస్తున్నారన్నమాట. అందువల్ల ఈ జబ్బుఓటర్ల దగ్గరే పుట్టింది. ఓటర్లు శాసనసభ్యులను అవసరంగా బాధపెట్టకుండా చూడాలి. శాసనసభ్యులు కర్కశంగా ఉండాలని నేననుగాని, కొంతకాఠిన్యం అవలంబించాలి. దేనికైనా ఒకపద్ధతి ఉండకూడదుగాని సరళవైఖరి ఉండాలి. సరియైన దృక్పథమూ, సరియైన వివేచనాశక్తి, సరియైనవర్తన అవసరం. ఎప్పుడైతే మెత్తబడి చెడుపని ఒప్పుకుంటాడో అతని శీలంలో రోగబీజాలు పడ్డాయన్నమాట. శరీరంలో విటమిన్లు తక్కువైతే జబ్బు ఎల్లా ప్రవేశిస్తుందో, అదేవిధంగా ఈరోగబీజాలను నశింపచెయ్యకపోతే సంఘంచెడిపోతుంది. మొదటిరోజున పర్మిటులైసెన్సు వాళ్ళతోవచ్చి రెండోరోజు అందులో భాగస్వామిఅయి పోతాడు. మనకు ఉండే విశాల ప్రపంచాన్ని, వ్యక్తులను, సంఘస్థితినిచూసి, శోధించిచూడగా దుర్వర్తన, అవినీతి నిరోధించ లేనంతగా లేవు. పరుషదుర్వర్తన, మంచి లక్షణాలు కనిపించకపోవు.

అధికారంలోకి వచ్చినప్పటినుంచి పదవులను కాపాడుకోవటంలోనే మంత్రులకు సరిపోవటంతో ఇక దేశహితైక కార్యాలు వారేంచేస్తారు? ఈమధ్య మామూలుగా జరిగే తంతాలుచూస్తే అసహ్యం వేస్తోంది. మూడేళ్ళవరకూ మంత్రి పర్దాలను మార్చరాదనే నిబంధన కదపరాని కార్యక్రమాలను పెడితేగాని పని తిన్నగా జరగదు. తిరువాంకూరుకు నేనచేచూచిం చాను: ఇది తప్పక యత్నించిచూడదగినది.

### భాషారాష్ట్ర నిర్మాణం

బ్రిటిషువారు భారతదేశాన్ని కచ్చాపచ్చాగా కలగాపులగంగా సంస్థానాలను రాష్ట్రాలను విడదీసి 500 ఏళ్లు మనం తపస్సుచేసినా ఐకమత్యం రాకుండా చేసి వెళ్లిపోయారు. మళ్ళీ దేశంలో ఐకమత్యాన్ని, సామరస్యాన్ని పవిత్రతను, సెలకొల్పటం సాధ్యంగాదు. దానికి నివారణమార్గం భాషారాష్ట్ర నిర్మాణం, ఇది ఒకన్ని మ్నజాతి ఉద్యమం కాదు. పతితజనోద్యమం కాదు. అంతర్వాహినిమైన దేశభక్తి ఉద్యమం భాషారాష్ట్రోద్యమం. నిజమైన స్వరాజ్యం భాషారాష్ట్రాలు వచ్చినప్పుడే వస్తుంది. ప్రజల భాషలో పరిపాలన జరిగినపుడే గ్రామీణులకు నాయకత్వం వస్తుంది. కోర్టులో న్యాయం ప్రజల భాషల్లో జరగాలి. పాఠశాలల్లో మనభాషలో మనకు విద్య బోధింపబడాలి. మాతృభాషలో ఏదయినా చెప్పినప్పుడు హృదయానికి హత్తుకుపోయి సూక్ష్మంగా గ్రాహ్యమవుతుంది. ఈ ఆటంకాలు వుండవు. మలబారు, కొచిన్, తిరువాంకూరులను కేరళరాష్ట్రంగా చెయ్యాలి. వీరిదంతా ఒకదేశం ఒక భాష, ఒక వాతావరణం, ఒక సంప్రదాయం. కర్నాటక్ ప్రాంతమైన 4½ జిల్లాలో 15 దక్కను సంస్థానాలు, కూర్గు మైసూరు కలిపితే ఒక మహాకర్నాటక్ రాష్ట్రమౌతుంది. చక్కని ఆదాయం, చక్కని దేశం ఏకఖండమవుతుంది. మహారాష్ట్ర, ఆంధ్రరాష్ట్రాలను అదేవిధంగా నిర్మించాలి. భాషారాష్ట్రాలు వస్తే తుంగభద్ర రామపాద సాగరం త్వరితత్వరగా జరిగి పోగలవు. బ్రిటిషువారు మనదేశాన్ని తఖలీఫంగా చేసిపోయినందుకు వారిని ఉరితియ్యాల్సిందే (కొరక్కుండా పోయారుగాని) (నవ్వు). మన స్వరాజ్యం సార్థకం గావాలంటే అందరికీ తిండి, బట్ట, విద్య, వైద్యం, ఇల్లు, వుండాలి. మనదేశపు కళలను, విద్యలను ఉద్ధరించాలి. మనరాయబార కార్యాలయాలను ఇతరదేశాల్లో ప్రారంభిస్తున్నాము. అవి మన సంస్కృతికి నిలయాలు కావాలి. భారతదేశం ఆగ్నేయాసియా రాజ్యాలకు భద్రం కావాలి. మనకు మంచి శిక్షణ అలవడితేగాని ప్రజాస్వామ్యం సరిగ్గా పనికిరాదు. కెనడా ఫుల్‌కోట్లు మనదేశానికి పనికిరావు. ఏ దేశానికి తగిన ఆచారాలు, మర్యాదలు, రాజ్యాంగం ఆ దేశానికి వుండాలి. స్వేచ్ఛ మనకు ఆశీర్వాదంగా వచ్చింది. అయితే స్వేచ్ఛను మనం అర్థతను సంపాదించుకొని, నిలుపుకోవాలి.

## గాంధీజీ సమాధి సంరక్షణ: గాడ్గిల్ ప్రత్యేక శ్రద్ధ

న్యూఢిల్లీ, మే 27: పర్యాటకాభివృద్ధి మంత్రి గాడ్గిలుగారు నిన్న గాంధీజీ సమాధిని సందర్శించిరి. సమాధి కాసలావానికి ఒకచిన్న ఇల్లూ, సమాధిపరిసరాలు పరిశీలించి, వీటిని ఎల్లా కాపాడాలనిందని గాడ్గిలుగారు ఉల్లేఖించిరి.

సమాధిని చెక్కుచెదరకుండా కాపాడుటకుగాను, దానిపై లేని పగుళ్ళను నిర్మించుటకుగాను ఇల్లాలు తగుచర్యలు చేయవలసిందని కూడా గాడ్గిలుగారు డిపార్టుమెంటు ఉద్యోగులను ఆదే


## ప్రకటన

కృష్ణాజిల్లా తిరువూరు గ్రామములో మాఆంధ్రదైనిక, సచిత్రవార, భారతి మాస పత్రికలను వారిస్వంత బాధ్యతపై విక్రయించుటకు రాధాకృష్ణ బుక్‌డిపో ప్రొప్రైటర్ గారిని కె. జి. కృష్ణమూర్తిగారిని మా న్యూసుఏజంటుగా 1-5-48 నుంచి నియమించినాము. మేనేజరు.

## మద్రాసు రేడియో

బుధవారం, జూన్ 2

మదరాసు 2:— 7-10 తె. వార్తలు. 7-30 ఎస్. రామనాథన్, వీణ. 8-0 ఇంగ్లీషులో వార్తలు. 8-30 ఎ. చూడామని, పాట. 12-30 కోట రామకృష్ణయ్య ఫిడేలు. 1-30 ఇ. వార్తలు. 2 గోటువాయిద్యం. 2-5 తె. వార్తలు. 2-15 కె. పి.నడిపేటు. 5-30 అన్నపూర్ణ దేవి సితారు. 6-0 ఇ. వార్తలు. 6-30 గ్రామస్తులకు, తోలుబొమ్మలాట. 7-15 తె. వార్తలు. 7-30 కె. వి. రాజయ్యంగారు ఫిడేలు. 8-0 జ్యోతిర్లింగం తెలుగునాటకం. 8-30 ఎస్. బాలసుబ్రహ్మణ్యం, పాట. 9-0 ఇ. వార్తలు. 9-15 కంట్రోళ్ళగూర్చి ఇంగ్లీషు ఉపన్యాసం. తక్కిన వేళలందు రికార్డులు.

## మదరాసు ధరలు

మదరాసు, మే 31:

వేరుసెనగ: (153 పౌ 1-కి ఎక్సుపోస్టా గిడ్డంగులు) మెషీన్ (సెల్సుటాక్సుతోసహా) బజారు రు. 139-0-0 142-8-0
ఆఫీసువద్ద రు.
వేరుసెనగనూనె: ఎక్సుపెల్లర్ (టాల్‌బోల్) (సెల్సుటాక్సుతో సహా) రు. 300
(గ్యారంటీ)
ఆముదం బజారుడెలివరీ ఎక్సుపెల్లర్ పర్ ఇంగ్లీషుకాండి 500 పౌనులు గలది మొదటిరకం రు. 355-0-0
కొబ్బరికాయనూనె (39 పౌను గల డబ్బా) రు. 25-4-0
బంగారు-వెండి నేటి మధ్యాహ్నం 1 గంటకు సవరను 1-కి ఎడ్డర్డు బొమ్మ సెల్సుటాక్సుతో సహా రు 76-0-0 పెట్లా బంగారు తులం 116-8-0 మూసబంగారు 115-4-0. సీమవెండి తులం 100-కి (రెడి) 173-0-0 తులం వెండి 1-12-0.

పంచదార

2 అందరు "హుబ్లీనగర్" రు. 105-8-9
2 అందరు "హోసుపెట్టు" రు. 105-4-8


## కోతలు, గాయములు, చర్మవ్యాధులకు క్యుటికూరా కావాలి

ప్రత్యేకంగా స్త్రీలు వంటింటిలోపల ప్రతిచర్మ వ్యాధికి క్యుటికూరా ఆయింటుమెంటు వాడండి. దాని శమనపరిచే విషనివారక స్వర్గ, మంతటను తగ్గిస్తూ, చర్మమును చక్కపరచును

క్యుటికూరా ఆయింటుమెంటు
CUTICURA OINTMENT

## బలకరం, ఆరోగ్యకరం నమ్మకమైన కోమల్

మిల్క్ ఆఫ్ మెగ్నీసియా టూత్‌పేస్ట్

కోమల్ మాన్యుఫాక్చరింగ్ కెమిస్ట్సు లిమిటెడ్ బొంబాయి
మద్రాసు ఆఫీసు, 289, చైనాబజారు రోడ్ మద్రాసు
డిస్ట్రిబ్యూటర్లు: మెస్సర్స్ పి. ఎడి. మైకేల్ అండ్ కంపెని 289, చైనాబజారు రోడ్ మద్రాసు

## నవలలు-నాటకములు-కథలు-

నవల అనిన ఒకని జీవితమును రసవంతముగా వర్ణించునది. నాటకమనిన ఒకని జీవితమును చమత్కారముగా చూపించునది. కథ అనిన ఒకని జీవితమునందలి రమ్యమైన ఒకఘట్టమును విడమర్చి చెప్పునది. సరస్వతీ గ్రంథమండలివారి 45 నవలలు, 11 నాటకములు, 25 కథల పుస్తకములు ఇందుకు పేరుపడినవి.

అన్ని బుక్ షాపులలోదొరకును. సరస్వతీపవర్ ప్రెస్, రాజమండ్రి.




## ప్రైమార్ లైఫ్ అండ్ జనరల్ ఇన్‌స్యూరెన్సు కంపెనీ, లిమిటెడ్.

హెడ్ ఆఫీసు: 'ప్రైమార్ యిన్‌స్యూరెన్సు బిల్డింగు' మద్రాసు.

### మోటార్ బండ్ల యజమానులకు మనవి

మోటార్ యిన్‌స్యూరెన్సు వ్యాపారములో ప్రైమార్ అత్యుత్తమమైన విజయము పొందినది. 12,000 మోటారు బండ్లకు పైగా భీమా చేయబడినది. దానిమీద సాలుసరి ప్రీమియము ఆదాయము రు.10,00,000 లు వచ్చును. కంపెనీపై అభిమానముంచి, "ప్రైమార్" ఇండియాలో ప్రముఖమైన మోటారు ఇన్‌స్యూరెన్సు కంపెనీగా చేసినవారికి మా కృతజ్ఞత తెలుపుచున్నాము.

మా మోటారు యిన్‌స్యూరెన్సు పాలిసీ హోల్డర్లు తమ పాలిసీలను మావద్ద రెన్యూ చేయుటమూలముగా వారి ఆదరణను కొనసాగించుచుండ గలందులకు వారిని వినయపూర్వకముగా కోరుచున్నాము. మోటారు యిన్‌స్యూరెన్సు చేయుప్రజలు తమ బండ్లను 'ప్రైమార్'లో భీమాచేసి, దిగువ అదనపు సౌకర్యములను పొందవలసినదిగా కోరుచున్నాము.

తక్కువ ప్రీమియము
వాయిదాలమీద సొమ్ము చెల్లింపు
హైఫ్లీట్ రిబేట్ & నో క్లెయిం బోనసు
రు. 10,000 వరకు ఉచితముగా ప్రమాదబీమా సౌకర్యము

### కావలెను

ప్రాతినిధ్యములేని అన్ని తావులలోను మిక్కిలి ఆకర్షణీయమైన మరియుబలమైన స్పెషల్ ఏజెంట్లు కావలెను. వివరములకు:

ఎం. ఎస్. బసవరాజయ్య, జనరల్ మేనేజరు.

ఫోన్: 4673

# నైజాంతో సాధ్యమైతే సమాధానం లేకపోతే అనివార్యమైతే యుద్ధమార్గం

## ఏదోవిధంగా తక్షణ సమస్య వారంరోజులలో తేలిపోతుందని డా॥ పట్టాభి హామీ

చెన్నపట్నం, మే 31: "సాధ్యమైతే సమాధానమార్గాన అనివార్యమైతే యుద్ధంవల్ల హైద్రాబాద్ సమస్య ఏవిధాన్నయినా సమగ్రమానాన తేలిపోగలదు. యుద్ధమనుక అయితే పట్టుమని పదిరోజులకన్న నైజాం నిలువలేడు. దీనిలో ఈషణ్మాత్రం సందేహం లేదు. అందువల్ల ఈసమస్యత్వరలో పర్యవసానమైనట్లు మనంవింటాం." డాక్టరు భోగరాజు పట్టాభి సీతారామయ్యపంతులుగారు నిన్న రుంత్రం వై. ఎం. ఐ. ఎ. లో జరిగిన బహిరంగసభలో ఒకప్రశ్న కు సమాధానంగా చెప్పిరి.

డా॥ పట్టాభిగారు ఇట్లు సమాధానమిచ్చిరి: నైజాం హజానికి గత మే 12 వ తేదీన బ్రిటిషువారు చేసిన ప్రకటనే కారణం. అది ప్రత్యేకమూ హైద్రాబాదు మీదే చేసినట్లు వున్నది. దాన్ని ఆసరాగా తీసుకొని నేను స్వతంత్రుడ నైతానని స్వతంత్రుడనని ప్రకటించాడు. స్వతంత్రం ఎంత చక్కగా నెలుగుతో మనం చూస్తూనే వున్నాము. కి ఎక్కడనుంచో మంచి అండ దొరికేసరికి ఈ అట్టహాసాలు చెయ్యడం. గా మనసైన్యాలు దండెత్తితే పట్టు పదిరోజుల పాటైనా అతని సైన్యాలు నిలవలేవు. ఇందులో ఈ షణ్మాత్రం సందేహం లేదు. అయినా అంత దుందుడుకు, దౌర్జన్యచర్యలు ఎట్లా సాగిస్తుందో దుర్గ్రాహ్యంగా వున్నది. నా ఒకనాడు త్వరలోనే ఈ సమస్య పరిష్కారమైనదని మీరు వింటారు. సాధ్యమైతే సంధిమార్గాన; అనివార్యమైతే యుద్ధమార్గాన.

మనకు కొన్ని సంప్రదాయాలు ఉన్నాయి. గాంధీమహాత్ముడు అహింసను నూరిపోశాడు. అరతిలివాడు ఎంత కుటిలనీతి వ్యూహం, తంత్రం, అవలంబిస్తాడు. ఎవరికీ బాధలేకుండా శాంతిపరకు ఈ సమస్య తేలాలని మనం కోరుతున్నాము. అనవసరంగా రక్తపాతం జరగటం మనకు ఇష్టం లేదు. బ్రిటిషువాడు రాజ్యాంగతంత్రం కల్పించి మనదేశాన్ని వదిలిపోయాడు. ఉత్తరాన కాశ్మీరులో బయలుదేరకముందే మహారాజా హరిసింగుతో సంధులు చేసుకున్నాడు. సమస్యకు సహాయం చెయ్యగలిగాము. ఇంకా వారులుగా లోకోద్ధరణ సంఘం కి పిల్లి మనం బాధపడుతున్నది లేదు. హైదరాబాదుతో నవంబరు 29 దాకా స్వాతంత్ర్యపు ఒడంబడిక ఉన్నది. దాన్ని గమిస్తే ఈ సారి ప్రతివాదులుగా రు కావలసివస్తుంది. మనం జాగ్రత్తగా చాలి. హైద్రాబాదులో బాధ్యత దన్న నాయకులేమి చెబుతున్నారు? సైన్యాలు గనుక మీపై దండెత్తితే కి 88 గా ఉన్న మీ వాళ్ళ బూడిద హైద్రాబాదు చేరేసరికి మీకేమీ కుండా చేస్తామంటున్నారు. ఇది అతిశయోక్తి కావచ్చు. ఎంత శక్తిలోనైనా కొంత సత్యం ఉందిగా! నిస్పృహులై వారొక లక్ష్యాన్ని చంపవచ్చు. భారత యూనియన్లో లక్షల ముసల్మానులు ఉన్నారు. వారి భారం మనదే. రక్షించితీరుతాము. తే మనం చాలా ప్రమాదకరమైన కార్యాన్ని చూపిస్తున్నామని మనలో మంది నమ్ముతున్నారు. మానవులు దాహాన్ని తగ్గించుకోవాలని అహింసలక్ష్యాలు కావాలని మనం చెబుతాము. కాని వీరి వైఖరి ఎల్లా ఉంటుందో ఇప్పుడు చెప్పలేము. కాశ్మీరు పైకి పంజాబుపైకి, బ. బెంగాల్ పైకి పాకిస్తాన్ సైన్యాలు పంపవచ్చు. ఇట్టిందు ఆలోచించుమని ఎత్తులు వేసి శత్రువు పట్టేట్టు చూడాలి. ఆర్థిక దిగ్బంధం కుట పెట్టరాదు అంటారు. పెడితే త్యోగాలన్నీ వాళ్ళకే కాబట్టి మనవాళ్ల మాన్ని కల్పించవచ్చు. ఇప్పుడు డోలాయమానావస్థలో ఉన్నాము. చనచేసి బుర్రవేడెక్కిన దురుణ్ణ శంకలు ఇవి అనుకోవచ్చు.

వారి తీర్మానంచేసుకుంటే ఈ శంక మనదారికి అడ్డురావు. సమయంవచ్చి కు బట్టియాలి. తీసి తీరుతాము. ను నిశామంటే మళ్ళీ వెనక్కి మళ్ళడా ఉండాలి. అది వివేకవంతుడి ం.

ప్ర: ఇంతబలంఉండీ హైద్రాబాద్ సమస్య ఎందుకు తేల్చరూ? తేల్చకపోవడం తప్పుకాదా?

స: మనకు ధైర్యం లేకకాదు; చాలకనూకాదు. వివేకవంతుడు మాటలోనూ, తీర్పులోను, వర్తనంలోనూ, నిగ్రహంతో వర్తిస్తాడు. ఇదివరలో మనం తప్పుచేసి ఉండవచ్చు. ఇక మళ్ళీ తప్పుచెయ్యరాదు.

ప్ర: మనం వ్యవధినిచ్చినకొద్దీ అతడు బలపడటంలేదా?

స: కాలం మనపక్షాన ఉన్నదనే ప్రతి రాజకీయవేత్తా సేనాపతి, సైనికుడూ గూడా అంటున్నాడు. మీరు కాదంటున్నారు. వాడికి బలమే పెరుగుతుంటే పొరుగులకు పెట్రోలు ఎందుకు తగ్గిస్తాడు. అది బలవర్ధక సూచనా? ఎన్నాళ్లు ఇల్లా ఎంతగడుతాడు? ఏదో దిగ్బంధం జరిగినందువల్ల అతను ఈ కట్టుదిట్టాలు చేసుకొని ఉండవచ్చు. ఈ దిగ్బంధం మనమేచేశామని అతనంటున్నాడు. మనం ఒప్పుకోవటంలేదు.

ప్ర: మన ప్రజ్ఞ యెంతసేపూ హిందూ సంస్థానాలపై సేగాని మహమ్మదీయ సంస్థానాలపై ప్రదర్శించమేమి?

స: కాశ్మీరు ఏ సంస్థానమా? జవహర్‌లాల్ తన మాతృదేశమైన కాశ్మీరు అంటే పక్షపాతం చూపిస్తున్నాడనీ, తన యాజమాన్యం క్రింద ఉన్న హైద్రాబాద్ అంటే అంతముందుకు రావటంలేదనీ నేనంటాను. అది అల్లా ఉంచండి. నాకేగనుక అధికారం ఉంటే హైద్రాబారు నవాబును, కాశ్మీరు మహారాజాను బందీలుగాచేసి అక్కడి వాణ్ణి ఇక్కడికి ఇక్కడివాణ్ణి అక్కడికి పంపివేస్తాను: 100 కి 88 గా హిందువులు ఉన్న రాజ్యానికి తురకవాణ్ణి 100 కి 84 గా ముస్లింలు ఉన్నరాజ్యానికి హిందువును పాలకులుగా పెట్టినది బ్రిటిషువారి కుటిల రాజతంత్రం. దానిఫలితం మనం అనుభవిస్తున్నాం. పోతూపోతూ ఆగస్టు 14 న బళ్ళాలో 15 వేల విమానాలు నాశనంచేసి పోయాడు.

ఒకరు:-అది వారినైజము.

స:-అది వారినైజమైతే, మనం అనుభవిస్తున్నాము.

ప్ర:-నైజాం స్వతంత్రాన్ని ప్రకటిస్తేనో.

స:-మాదాం. ఏడురోజుల్లోనే ఏదో ఒకటి తేలిపోగలదు.

ప్ర:-అసలు ఈ సవాబులను రాజాలు ఎందుకు తొలగించరాదు?

స:-నాయకపాలు లేకుండా చేసే ముచాలు. పూర్వాధికారంతో చూస్తే ఇప్పుడు వాళ్లను కోరలుతీసిన పాముల్ని చేశాము. 562 సంస్థానాలల్లో వేళ్లు మడచి చెప్పే 9 సంఖ్యలోకి తగ్గించుకుపచ్చాము. ప్రజాప్రతినిధులు చెప్పినట్లు చేసుకొనేస్థితికి తెచ్చాము. ఇంతకన్న హత్య ఒకవినోదమైతే తప్ప వేరేహత్య ఎందుకు?

## కరాచీకి పాకిస్థాన్ విమాన కార్యాలయం మార్పు?

కరాచీ, మే 30: పాకిస్థాన్ విమాన శాఖ కార్యాలయాన్ని రావల్పిండినుంచి కరాచీకి మారుస్తున్నారని తెలుస్తున్నది. పాకిస్థాన్ వైమానిక దళాధిపతి ఎయిర్ మార్షల్ పీరీకీన్ ఇందుకు అవసరమైన ఏర్పాట్లు చేయడానికి ఇక్కడికివచ్చారు. (యు. ప్రె.)

## పాకిస్థాన్ అంతర్విశ్వ విద్యాలయాల బోర్డు

కరాచీ, మే 30: పాకిస్థాన్‌లోని వివిధ విశ్వవిద్యాలయాలమధ్య పరస్పర సహకార భావాన్ని పెంపొందజేయడానికి అంతర్విశ్వవిద్యాలయ సంఘాన్ని ప్రభుత్వం స్థాపించినది. యు. ప్రె.

## కరాచీ గుజరాతీ పత్రికపై బొంబాయి ప్రభుత్వ నిషేధాజ్ఞ

బొంబాయి, మే 29: కరాచీనుంచి వెలువడే గుజరాతిపత్రిక "అగిన్లా"ను బొంబాయి రాష్ట్రంలో ఎక్కడా అమ్మకూడదనీ, రాష్ట్రంలోకి తీసుకొని రాకూడదనీ బొంబాయిప్రభుత్వం ఆజ్ఞాపించింది. యు. ప్రె.

## బాలభట సంస్థల సమ్మేళనము

న్యూఢిల్లీ, మే 29. బాయ్‌స్కౌటు అసోషియేషను ప్రతినిధులును, హిందూస్థాన్ బాయ్‌స్కౌటు అసోసియేషన్ ప్రతినిధులును సమావేశమై ఈ రెండు సంస్థలను ఏకము చేసి అంతర్జాతీయ బాలభట సంఘమునకు అనుబంధముచేయ నిశ్చయించిరి. ఈసంస్థ రాజకీయములతోను మతములతోను ఎట్టి సంబంధములేనిదిగా నుండవలెనని తీర్మానించిరి. (అ. ప్రె.)

# పాకిస్థాన్ రైళ్ళలో మొదటి తరగతి రద్దు

## రహదారిశాఖ సలహా సంఘ సిఫార్సు

(ఆంధ్ర పత్రిక విలేఖరి)

కరాచీ, మే 28: పాకిస్థాన్‌లోవున్న రైళ్ళన్నిటిలోని మొదటి తరగతిని రద్దు చేయవలసిందని పాకిస్థాన్ ప్రభుత్వ రహదారిశాఖ సలహా సంఘంవారు సిఫార్సు చేసిరి. ప్రస్తుతమున్న రెండవ తరగతినే కొద్ది సౌకర్యములతో మొదటి తరగతిగా మార్చి, చార్జీని రెండవ తరగతి చార్జీకన్న కొంచెము పెంచవలసిందనికూడ సలహా సంఘంవారు సిఫార్సుచేసిరి. ఇంటిదరు తరగతిని రద్దుచేసి, దానిని అదే చార్జీతో రెండవ తరగతిగా మార్చవలెను. మూడవ తరగతికి కొన్ని అదనపు సౌకర్యములను చార్జీలో మార్పుచేయకుండా కలిగించవలెననికూడ సలహా సంఘంవారు సిఫార్సు చేసిరి.

## పాకిస్థాన్‌లో విదేశ పరిశ్రమలు

పాకిస్థాన్‌లో పరిశ్రమలను స్థాపించదలచుకొన్న విదేశపారిశ్రామికాధికారులు పాకిస్థాన్‌లో నివసించుచున్నవారికి 51 శాతపు షేర్లు యివ్వవలెను. అప్పుడే వారికి ప్రభుత్వమునుండి అవసరమగు సహాయము లభించగలదు. అని పాకిస్థాన్ పారిశ్రామిక విధానము ననుసరించి సింధు పారిశ్రామిక వ్యాపార సంఘ డైరెక్టర్లు నిర్ణయించిరి.

## ముస్లిం కాందిశీకుల దౌర్జన్యం

గోధ్రానుండి కరాచీకి వచ్చిన ముస్లిం కాందిశీకులు దౌర్జన్యంగా మందిరముల తలుపులను పగులకొట్టి ఆక్రమించుకొంటున్నారు. విగ్రహములకు అలంకరింపబడిన దాదాపు 5 వేల రూపాయల విలువగల నగలను, వెంట సాముగ్రిని కాందిశీకులు భుక్తంచేసుకొన్నారని మందిర ధర్మకర్తలు చెప్పినాడు.

# పాకిస్థాన్ రాజ్యాంగ విధాన లక్ష్యములు

## ప్రపంచముస్లిం దైవజ్ఞుల సహాయం

కరాచీ, మే 29: పాకిస్థాను భవిష్యద్రాజ్యాంగవిధాన లక్ష్య నిర్వచనమునందు ప్రపంచమునందలి అన్ని మహమ్మదీయ రాజ్యముల సుప్రసిద్ధ దైవజ్ఞుల సహాయము కోరబడునని తెలియుచున్నది. పాకిస్థాను రాజ్యాంగపరిషత్తులో కొంతమంది యిట్టి కృషి చేయుచున్నారు. పాకిస్థాను రాజ్యాంగము షేరియట్ నిబంధనలకు అనుగుణముగా నుండవలెనని వారు వాంఛించుచున్నారు. ఉలేమాలు, ఇతర ప్రజాహిత సంస్థల తోడ్పాటుతో పాకిస్థాను రాజ్యాంగము షేరియటు నిబంధనలకు అనుగుణముగా నుండవలెనని నిరంతరముగా వారు ప్రచారము గావించుచున్నారు. ఐనప్పటికి అత్యధిక సంఖ్యాకులు యిందుకు అనుకూలముగా లేరు. ఆగస్టు అంతమునజరుగు పాకిస్థాను రాజ్యాంగ పరిషత్తులో ఈ విషయము ముఖ్యమైనదిగా నుండునని తెలియుచున్నది. (స్వ. వి.)

## విమాన కంపెనీలను ప్రభుత్వపరం చేయుటకు ఆలోచన

న్యూఢిల్లీ, మే 27: అధినివేశ రాజ్యముల రాకపోకశాఖా ప్రతినిధుల సమావేశము లండన్లో జూన్ 7 తేదీన ప్రారంభమగును. ఈ సమావేశములో రాకపోకశాఖా కార్యదర్శి విమానశాఖగారు ఇండియాకు ప్రాతినిధ్యం వహింతురు; వీరు లండనుకు జూన్ 3 వ తేదీన బయలుదేరెదరని తెలియుచున్నది. రాకపోకలమంత్రి కిద్వాయ్‌గారు కొన్ని భారతీయ విమాన కంపెనీల ప్రతినిధులతో విమాన కంపెనీలను ప్రభుత్వపరం చేయుట విషయమై చర్చలు జరిపెదరు. ఒకానొక వినూనమార్గమును ప్రభుత్వపరం చేయుట లాభదాయకమా లేక ఒకటి రెండు విమాన కంపెనీలను స్వాధీనం చేసుకొనుట మంచిదా అన్నవిషయమును విచారించుటకై ప్రభుత్వము ఇటీవల ఒక నిపుణుల సంఘమును నియమించెను; ఈ సంఘం సాధకబాధకములు ఆలోచించి రెండవ మార్గమే మంచిదని సూచించెనని తెలియుచున్నది. వాటాలమీద స్పెక్యులేషన్‌ను నివారించుటకై, ఇప్పటికి కొన్ని మాసములక్రితం ఒకానొక నిర్ణీత దినమున ఉన్న ధరనే ప్రమాణముగా తీసుకొని కోటాదార్లకు నష్ట పరిహారం ఇత్తునని ప్రభుత్వం ప్రకటించుననికూడా తెలియుచున్నది. ఇండియన్ సేవనల్ ఏర్‌వేస్, ఇంకా ఒకటి రెండు కంపెనీల ప్రతినిధులతో కిద్వాయ్‌గారు సంప్రతింపులు జరిపెదరు.

## కీ॥ శే॥ వేదాంతం భావనారాయణగారు

కీ॥ శే॥ డా॥ వేదాంతం భావనారాయణగారు 27 ఉదయం మరణించిరి.

# సెకెండరీ విద్యావిధానమునందు ప్రాంతీయ భాషకు అగ్రస్థానం

## ఆంగ్లభాష మహాడవభాషగా ఉండాలని చెన్నరాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం

మదరాసు, మే 31: ఇకముందు సెకండరీ విద్యావిధానమునందు ప్రాంతీయ భాష ప్రధానభాషగను, హిందూస్తానీ లేక సంస్కృతం, అరబికు, పెర్షియను ఉర్దూ భాషలలో నేదయిన రెండో భాషగను, ఇంగ్లీషు మూడవ భాషగ నుండునని, మదరాసు ప్రభుత్వంవారు ఉత్తరువు చేసిరి.

హిందూస్తానీగాని యితర భాషలు గాని 1 నుండి 3 వ ఫారమునకు విధిగా ఆంధ్రకేరళ కర్నాటక రాష్ట్రములందు నేర్చుకొనవలెను; తమిళనాడులో అట్టి నిర్బంధము లేదు.

సెకండరీ విద్యావిధానం పునరుద్ధరణ గూర్చి ప్రభుత్వం వారి ఉత్తరువులు యిట్లున్నవి.—

సెకండరీ విద్యావిధానం యొక్క ఉపయుక్తంగాను, సమర్థత గల్గియుండుటకును, విద్యార్థుల అభిలాషలకు తగినట్లు యొక్క విషయాలు నేర్పుటకు ఏర్పాటు చేయుటకు తగినట్లు మార్చుటగూర్చి విచారింప సెకండరీ ఎడ్యుకేషను బోర్డువారు కోరబడిరి. వారి సిఫార్సులను రాష్ట్రీయ విద్యా సలహాసంఘంవారు పరిశీలించి శిఫార్సులు చేసిరి. అవన్ని ప్రభుత్వంవారు జాగ్రతగ పరిశీలించి యీ దిగువ ఉత్తరువులు చేసిరి:

1. సాంకేతిక విద్యకై ప్రత్యేక హైస్కూల్సు స్థాపించుటకన్న, ప్రస్తుతమున్న పాఠశాలందే వివిధ రకముల విద్యలు నేర్పుటకు ఏర్పాటులు చేయుట మంచిదని యెంచి, కొన్ని పాఠశాలలను మాత్రం ప్రత్యేకించి, అందు మామూలుగ యిపుడు చెపుతున్న విద్యలతోబాటు 4 ఫారంనుండి ఈ సంవత్సరంనుండే గ్రాంతరకం విద్యలు గూడ నేర్పుటకు అనుమతి ఒడంగబడెను.

2. హైస్కూలు తరగతులలో అస్సనల్సు (ఐచ్ఛిక విద్యలు) నేర్పే పద్ధతి తీసివేయ నిశ్చయించిరి. ఈనియమం 1949-50 సం॥ నుండి అమలు జరుగును. గ్రాంతవిద్యలు నేర్పుట 1948 నుండి 4 వ ఫారములో ప్రారంభించబడును.

### భాషల స్థితి

వివిధభాషల తరతమ భేదాల గూర్చి ప్రభుత్వంవారు విశ్వవిద్యాలయములు రాష్ట్రీయ విద్యాసలహా సంఘముల శిఫార్సులను గమనించిరి. హిందూస్తానీ 1 వ ఫారమునుండి నేర్పుదురు కనుక ఇంగ్లీషు 2 వ ఫారమునుండి 6 వ ఫారము వరకు నేర్పిన చాలునని నిశ్చయించిరి.

ఇకముందు (1) హిందూస్తానీ 1 నుండి 3 వ ఫారం వరకు నేర్పాలి. (ఇపుడు 2 నుండి 4 వరకు గలదు)

(2) విద్యార్థులు-హిందూస్తానీ గాని, దానికి బదులు సంస్కృతం అరబికు పెర్షియన్, ఉర్దూ భాషలలో నేదయిన ప్రాచీనభాషలు నేర్చుకొనవచ్చును. ఉర్దూ చదవదలచినవారు నాగరిలిపి నేర్చుకోవాలి.

(3) ఇకముందు సెకండరీ విద్యావిధానమునందు అన్ని తరగతులలో ప్రాంతీయ భాష ప్రధాన మగను, హిందూస్తానీ గాని, దానికిబదులునేర్చే ప్రాచ్యభాష గాని రెండవదిగను, ఇంగ్లీషు మూడవదిగ నుండును.

(4) 1 నుండి 3 వ ఫారంవరకు హిందూస్తానీగాని ప్రత్యామ్నాయ భాషగాని ఆంధ్రకర్నాట, కేరళ, రాష్ట్రములందు విధిగా నేర్చుకోవాలి. తమిళనాడులో మాత్రం ఐచ్ఛికం. తమిళనాడులో మాత్రం తండ్రిలేక గార్డియను ప్రత్యేకంగా రెండవభాషగ ఏది తనబిడ్డ నేర్చుకోవాలని కోరకపోయినచో విద్యార్థి ఏ భాషా తరగతిలో కూర్చుంటే ఆభాష కోరి పుచ్చుకున్నట్లే ఎంచబడును. ఈ భాషలలో పరీక్షలు జరుగును.

4 నుండి 6 వ ఫారంవరకు, విద్యార్థులు ప్రాంతీయభాషతో బదులు, రెండోభాషగ హిందూస్తానీగాని, సంస్కృతం, పెర్షియను, అరబికు, ఉర్దూలలో నేదయిన గాని, లేక విదేశభాషలలో నేదయిన నేర్వవచ్చును. అట్టి విద్యార్థులకు ప్రాంతీయభాష వారానికి 4 పీరియడ్లు, యితర భాష 4 పీరియడ్లు నేర్పబడును. ప్రాంతీయ భాషమాత్రమే నేర్చువారికి 8 పీరియడ్లు ప్రాంతీయ భాషయే నేర్పబడును. 1-3 ఫారాలలో నేర్పినభాష 4-6 ఫారాలలో నేర్పదలచినచో ఆ భాషలలో వారి సమర్థతనుబట్టి అనుమతించవచ్చును.

(5) నీతి మతబోధ ఎత్తివేయాలని సిఫార్సు ప్రభుత్వంవారంగీకరించిరి. ముస్లిములకై ప్రత్యేకించబడిన విద్యాలయాలందు 22-9-33 తే, 7-2-48 తేదీ జి. ఒ. ల ననుసరించి మతబోధ ఏర్పాటు చేయబడును.

పారతంత్రపు విధులు నేర్పుట అవసరమని ఎంచి, స్కూలు బోధనక్రమంలో అది చేర్పబడెను. 1 నుండి 6 వ ఫారమువరకు నేర్పే విద్యావిషయక్రమం (సిలబసు) తయారయినది. దాన్ని వేరే ప్రకటింతుము.

### వృత్తివిద్యల బోధ

ఎలిమెంటరీ పాఠశాలలలో నేర్పు ప్రాథమిక విద్య (బేసికు ఎడ్యుకేషను) ననుసరించియే 1-3 ఫారాల సెకండరీ తరగతులలో గూడ నేర్పాలని ప్రభుత్వంవారు తలంచిరి. అందుచే 1-3 ఫారాలందు ఏదో ఒక వృత్తి ముఖ్యంగా నేర్పాలని, యితర చదువులన్ని దానికి దోహదంగా నుండాలని నిశ్చయించిరి. బాలుర పాఠశాలలలో మూడువృత్తులు నేర్పాలు ప్రస్తుతానికి చేయబడును. అవి చేతి నేత, కిణ్ణపని, తోటవ్యవసాయం పని. ఇందులో ఒకటిగానీ ఎక్కువగాని నేర్పవచ్చును. బాలికాపాఠశాలలందు ఇంటిపనులు 3 వ ఫారం వరకు నేర్పబడును; హైస్కూలు తరగతులలో గృహనిర్వహణ శాస్త్రం ఉన్నత విద్య ప్రత్యేకంగా చెప్పబడును.

1 నుండి 3 వ ఫారంవరకు నేర్పే తిక్కినచదువులలో, ప్రథమభాష రెండో భాష 1 వ ఫారంనుండి, 3 వ భాష (ఇంగ్లీషు) 2 వ ఫారంనుండి. లెక్కలు జనరలు సైన్సు సాంఘికవిద్యలు, పౌరత్వపు విధులశిక్షణ, శాస్త్రజ్ఞులు, దేహపరిశ్రమ, మతము, నీతిగూడా నేర్పబడును. విద్యాశాఖ డైరక్టరుగారు యీ విషయాల గూర్చిన సిలబసు శిలలుగ తయారుచేయుదురు.

సిలబసు చిక్కుముసాయిదా తయారయినది. శిలలయిన ప్రతి తయారుకాగానే ఉత్తరువులు జారీచేయబడును. నూతన విధానం అన్ని పాఠశాలలలో 1948-49 నుండి అమలుజరగాలని ఉత్తరువుచేసిరి. ప్రాతపద్ధతి 2, 3, 4, 5 ఫారాలందు 1948-49 వరకున్ను, 3, 6 ఫారాలందు 1949-50 సం॥ వరకును అమలుసంగుడును. ఎస్. ఎస్. ఎల్. సి. స్కీముకి అవసరమగు సవరణలు విద్యాశాఖ డైరక్టరుగారు చేయకోరబడిరి. భాషల విషయంలో 1948-49 సం॥ నందు 1 వ ఫారములో తప్ప తిక్కినఫారాలందు యిపుడున్న సిలబసు అనుసరింతురు; ప్రస్తుతద్వితీయభాషలకు చెందిన గ్రాంతసిలబసు 1 వ ఫారములో 1948-49 యందు, ఇంగ్లీషుకి చెందిన గ్రాంతసిలబసు రెండవఫారములో 1949-50 లోను అనుసరించబడును.

### దృక్పథం

బిడ్డలలోనున్న తెలివి తేటలను పైకి తెచ్చి వారిని, ఉత్తములుగ చేయాలను నూతన దృక్పథము ననుసరించి, యీ మార్పు విద్యావిధానంలో అనుసరించుచున్నారు. గాని, ఏదో పాఠాలు మార్చడం మాత్రమే కాదని గ్రహించాలి. పాఠశాల సాంఘిక కేంద్రంగా బిడ్డలకు మున్ముందు జీవితంలో పనికొచ్చునట్లు శిక్షణమొసంగు కేంద్రంగాను ఆకర్షణీయంగా నుండాలి. సివికుపాఠాలు సంఘజీవితవిధానం పరిశుభ్రత పాఠశాలలలోనే నేర్చుకోవాలి. ఈ స్కీము, యీ మార్పుయొక్క ముఖ్యోద్దేశాల ననుసరించి, విద్యాలయాధికారులకు అవసరమగు ఉత్తరువులుచేయ విద్యాశాఖ డైరక్టరుగారు కోరబడిరి.

## మైసూరులో గోవధను నిషేధించు చట్టము

బెంగుళూరు, మే 29: సంస్థానములో గోవధను ఆపివేయు బిల్లును మైసూరు ప్రజాప్రతినిధిసభవారు నేడు ఆమోదించిరి. మైసూరుకు పాలుతక్కువగా నుండుటవల్ల పాడిపశువులు యొక్కువగా అవసరమని, వ్యవసాయపనులలో సహాయముచేయుటకు ఎడ్లు, దున్నలు మున్నగునవి అవసరమని బిల్లును ప్రతిపాదించిన వ్యవసాయ శాఖ మంత్రి చెప్పెను. ఈ కారణంచేత గోవులు ఎడ్లు, దున్నపోతులు, దూడలవధ ఆపు చేయుబిల్లు, వధకై వానిని ఎగుమతిచేయుటను ఆపుబిల్లు అవసరముగా తలపబడెనని ఆయనచెప్పెను. చట్టము అతిక్రమించువారికి పైదుశిక్ష, లేక జరిమానా లేక రెండు విధింపవచ్చును.

పశుబలి నాపు బిల్లునుగూడ సభవారు ఆమోదించిరి. మైసూరునందలి చక్కెర ఫ్యాక్టరీలలో ఉపయోగించే చెరుకుగడ పైసెస్సు విధించు బిల్లునుగూడ సభవారు ఆమోదించిరి. (అ. ప్రె.)

## వివాహము

కీ॥ శే॥ సనుమర్తి కృష్ణమూర్తిగారి కుమార్తె విశ్వేశ్వరమ్మకును, డా॥ పున్నా వజ్రుల విద్యాసాగరుగారికిని 30 తేదీన కోడంబాకం స్టేషనువద్ద కృష్ణకుటీరంలో వివాహం శాస్త్రయుక్తంగా జరిగెను.

# "మరొక ప్రపంచ యుద్ధం వచ్చి తీరుతుంది"

## జర్మన్ యువతీ యువకుల అభిప్రాయం

బెర్లిన్, మే 30: నేటి జర్మన్ యువతీయువకులలో నూటికి దాదాపు 80 మంది మరొక ప్రపంచయుద్ధం సంభవిస్తుందనే విశ్వసిస్తున్నారని రాయిటర్ ప్రత్యేకవిలేఖరి జాహ్నసెట్ వ్రాస్తున్నాడు. ఈ విషయమై దక్షిణ జర్మనీలోని యువతీయువకుల అభిప్రాయాన్ని తీసుకొనడానికి ఓటింగు జరిపారట. పాఠశాలలకు వెళ్లే సీనియర్ విద్యార్థులు ఈ ఓటింగులో పాల్గొన్నారు.

ఇరవై సంవత్సరాల వయస్సుగల విద్యార్థులలో నూటికి 76 మంది, తిరిగి ప్రపంచ యుద్ధం వస్తుందనే మీ నమ్మకమా?" అని ప్రశ్నించగా, "ఔను" అని సమాధానం చెప్పారు. పదునాలుగు ఇరవై సంవత్సరాల వయస్సుగల విద్యార్థులలో నూటికి 81 మంది యుద్ధం వస్తుందనే తమ విశ్వాసమైనట్లు బదులు చెప్పారు. విద్యార్థులు, విద్యార్థినులు ఇచ్చిన సమాధానాలలో, ఇంచుమించు వ్యత్యాసమేమీ లేదనే చెప్పవచ్చు. గత యుద్ధంలో ప్రత్యేకంగా పాల్గొని, విమానదాడుల అనుభవజ్ఞానం గలవారు అచిరకాలంలోనే మరొక ప్రపంచ సంగ్రామం వచ్చి తీరుతుందని అభిప్రాయపడ్డారు.

## అకిన్లెన్ భవనంలో నెహ్రూ

(స్వకీయవిలేఖరి)

న్యూఢిల్లీ, మే 27: ప్రభుత్వ భవనము విషయమై కొన్ని తాత్కాలిక నిర్ణయములు జరిగెను. ప్రభుత్వ భవనమును ఇంకా కొంతకాలమువరకు గవర్నర్ జనరలుగా ఉన్నవారే ఉపయోగించుకొనెదరు. ఆకిన్లెక్ నిష్క్రమణానంతరం ఖాళీ అయిన కమాండర్-ఇన్-చీఫ్ భవనములో ప్రధానమంత్రి నివసించవలెనని నిర్ణయింపబడెను.

## తుంగభద్రా ప్రాజెక్టు కూలీల దుర్మరణం

హోస్పేట, మే 29: తుంగభద్రా ప్రాజెక్టు నిర్మాణములో మునిరాబాద్ వద్ద మొన్నరాత్రి కాలువతవ్వుచున్న కూలీలపై ఆకస్మాత్తుగా పై అండవిరిగి పడుటచే దాదాపు 40 మంది మరణించినారని తెలిసింది. వీరిపై రాళ్లుకుట్టగా పడుటచే వెంటనే శవముల తీయుటకును, మరణించిన వారిసంఖ్య తెలుసుకొనుటకును వీలులేక పోయినది. మొత్తం 40 మంది మరణించి ఉంటారని మూఢిగా తెలియుచున్నది. (స్వ. వి.)

## కర్నూలులో రజాకార్ అరెస్టు

కర్నూలు, మే 31: స్థానిక రైల్వే స్టేషనులో ప్రత్యేకంగా నియమింపబడిన పోలీసులు నిన్న సాయంకాలం స్టేటు ఫారంమీద తారటలాడుచున్న జహీరుద్దీన్ అను నతనిని రజాకార్ అను అనుమానముతో అరెస్టుచేసిరి. రైల్వేపోలీసు హెడ్ కాన్‌స్టేబులు యీ ఉదయం రైలునుండి దిగిన షేక్ హుస్సేన్ అనునతనిని అరెస్టు చేసి ఆతనివద్దనున్న మూడడుగుల పొడవు గల కత్తిని స్వాధీనంచేసుకొనెను. ఈ కత్తిని అతడు వస్త్రములతో చుట్టి గుప్తముగా దాచుకొనెను.

## కమ్యూనిస్టుల రాజీనామాలు

మచిలీపట్నం

డా॥ కె. వెంకటరామశాస్త్రి (ఎం. బి. బి. ఎస్.) గారు తాను భారతకమ్యూనిస్టు పార్టీనుండి రాజీనామా చేసినానని, తెలియజేసిరి.

### మైలవరం

మైలవరంఫిర్కా వాస్తవ్యులు డి. పీర బ్రహ్మచారి, కృష్ణమాచారి, డి. జమలయ్య, మరి నలుగురు తమ కమ్యూనిస్టు పార్టీ సభ్యత్వములకు రాజీనామా యిచ్చిరి.

## సభలుసమావేశములు

చిత్తూరు, ఉత్తర ఆర్కాటు జిల్లాల అర్చకుల మహాసభ జూన్ 2 న తిరుపతిలో జరుగును.

గుంటూరుజిల్లా గాంధీజాతీయ స్మారక నిధి సంఘసమావేశం జూన్ 5 న తెనాలిలో జరుగును.

గుంటూరుజిల్లా కాంగ్రెస్ కార్యకర్త సమావేశము జూన్ 3 న తెనాలిలో జరుగును.

# ఆంధ్ర విశ్వవిద్యాలయ పరీక్షా ఫలితాలు

వాల్తేరు, మే 28: 1948 ఏప్రిల్ నెలలో జరిగిన బి. ఎస్. సి. (ఆనర్సు) డిగ్రీ పరీక్షలో యీ దిగువ నంబరువారు ఉత్తీర్ణులైరి.

2 వ భాగం

కెమిస్ట్రీ కెమికల్ టెక్నాలజీ మెయిన్

మొదటి తరగతి:—281 282 284 287 288 289 290 291.

రెండవ తరగతి:—283 285 286.


ఈ అద్భుత




ద్రవబాధానివారిణిమీ

చర్మ

వ్యాధులకువాడండి.

మీ కెమిస్టువద్దగాని బజారులో గాని కొనుడు.

డి. డి. డి. ప్రిస్క్రిప్షన్

D.D.D. PRESCRIPTION

No. 1.

మదనకామేశ్వరం తైలం

ఇది మేహములు, వికారాలు, నిస్సత్తువ, శుక్ర నష్టము, అతిమూత్రము, మొదలగువాటిని ఖండించి, మంచి బలమును వీర్యవర్ధకత్వమును కలిగించుటలో అద్భుతమైనది. 2 డబ్బీలు చాలును. 20 తులముల డబ్బీ రు 2/- పోస్టేజి ప్రత్యేకము.

పి. సి. ఏ. అండ్ కంపెనీ.

ఆయుర్వేదసమాజం, పెరిదేపి. (నెల్లూరుజిల్లా)

బ్రాంచి: 7, సీను మొదలియారి, మద్రాసు.

శిరోజములకు అధిక సౌందర్యము... శిరస్సునకు అధిక చల్లదనము... క్రమముగా వాడుడు

'వాసెలైన్' హెయిర్ టానిక్

స్త్రీలకు మరియు పురుషులకు

## గంటల పంచాంగం

సర్వధారి సం॥ వైశాఖ బ॥ నవమి
1948 సం॥ జూన్ 1 మంగళవారం
మం॥ నవమి సా 7-16 పూర్వా ప 2 20
వర్జ్యం రా 12-49 ల 2-33 కు.
బ॥ దశమి జూన్ 2 బుధవారం
బ॥ దశమి రా 8-46 ఉ భా సా 4-32 వర్జ్యం
లె 5 22 ల.

ఆంధ్రపత్రిక
సర్వధారి సం॥ వైశాఖ బ॥ నవమి
మంగళవారం

## హైదరాబాదు సమస్య

హైదరాబాదు ప్రధాని మీర్ లాయక్ అలీగారు లోగడ నిర్ణయమైన ప్రకారము ఈ సరికి భారత ప్రభుత్వ ప్రతిపాదనలకు నిజాం ఆమోదమును పొంది ఢిల్లీ వెళ్లి తిరిగి రావలసియుండెను. మే 26వ తేదీన అత్యంత ప్రధానమైన ఒక ప్రకటననుకూడ హైదరాబాదు ప్రధాని చేసియుండవలసినది. కాని భారత అధినివేశ ప్రభుత్వముతో సంప్రతింపులు ప్రారంభించిన దిమొదలు నేటివరకు ఏ ఒక్క సందర్భములోకూడ అనుకున్న ప్రకారముగాని, లోగడ నిర్ణయమైన విధముగాని జరిగి యుండలేదు. సమాధానము కుదిరినట్లును, నిజాం ఆమోదించిన ఉత్తరక్షణము ఒడంబడిక వివరములు వెల్లడి కాగలవని ఇప్పటికెన్ని పర్యాయములో అటు ఢిల్లీ నుండి, ఇటు హైదరాబాదు నుండి కూడ వార్తలు ప్రచారమయ్యెను. నిజాం ఆమోదమును పొంది ఢిల్లీకిబయలుదేరబోవు చుండగా రజాకార్ల విమానాశ్రయ ముట్టడివలన రాయబారవర్గ ఢిల్లీ ప్రయాణము వాయిదాపడవలసి వచ్చినట్లుకూడ ఒక సమయమున ప్రకటింపబడెను. నిజాం ఆమోదించియుండిన ఆపత్రమేమైనదో నిజాంకు మాత్రమె తెలిసియుండును.

ఇప్పుడుకూడ పరిస్థితి కుదిరినదని, ఈ వారాంతములోగ భారత, హైదరాబాదు ప్రభుత్వములకు సమాధానము కుదురుట తథ్యమని ఘురానా మనిషి ఒకరు తనకు తెలిపినట్లును, కాని హైద్రాబాదు మంత్రివర్గ సమావేశమున మజ్లిస్ ప్రతినిధుల మంకుపట్టు కారణముగ ఆదివారము ఉదయము ఉండిన అవకాశము లు సాయంత్రమునకు తగ్గిపోయినట్లును మా హైదరాబాదు విలేఖరి వ్రాసెను. మొదటినుండియు ఈ ఇత్తేహాద్ ప్రతినిధులే ఆఖరు క్షణములో అంతవరకు జరిగిన తీవ్ర కృషిని భగ్నము చేయుచుండిరి. ఇత్తేహాద్ ముస్లిమీన్‌ను అక్రమ సంస్థగ ప్రకటించవలెనని, రజాకార్లను రద్దుచేయవలెనని భారత ప్రభుత్వము నిజాం ప్రభుత్వమునకు సూచించియుండెను. అట్టి సంఘ ప్రతినిధులతో భారత ప్రభుత్వ ప్రతిపాదనల చర్చించుట నిరుపయోగమే గాక, అనవసరము కూడ నగును.

సంస్థానమున బాధ్యతాయుత ప్రభుత్వమును స్థాపించవలెనని, వెంటనే ఒక లౌకికాత్మక మంత్రివర్గమును, హిందువులకు రిక్షానములు, ముసిముల కు 4 స్థానములు ఇచ్చినట్లు, సలకొన్నవలెనని భారత ప్రభుత్వము ఆదేశించియుండెను. నిజాం ఆ ప్రతిపాదనమును అంగీకరించిన ప్రస్తుతమంత్రి వర్గము రద్దయిపోక తప్పదు. తమ మరణదండన ఉత్తరువును రామే ఆమోదించగల అవ్యక్తపు రాజకీయ వేత్త లుండరుగదా! ప్రస్తుత మంత్రివర్గమును రద్దుచేయుటకు మంత్రులెవ్వరును అంగీకరింపరు. కనుక భారత అధినివేశ ప్రభుత్వ ప్రతిపాదనలను అంగీకరించుటో తిరస్కరించుటో చేయవలసినది నిజాం. ఇంతవరకు వారు తమ మంత్రుల సలహాప్రకారము ప్రవర్తించుచుండిన, ఆ మంత్రుల సలహాలు సమాధానసాధనకు దోహదము చేయలేదన్నది స్పష్టమైనది. అట్లు గాక నిజాం స్వతంత్రముగనే భారతప్రభుత్వ ప్రతిపాదనలపై నిర్ణయము చేయుచుండిన, నిజాంతో సమాధానమే దుర్లభమని స్పష్టమగుచున్నది.

ఏమైనను భారతప్రధానామాత్యుడు ఉదకమండలం సమావేశమునుండి ఢిల్లీ తిరిగివచ్చిన వెంటనే హైదరాబాదు ప్రధాని నిజాం అంగీకారమును పొందిగాని లేక తిరస్కారమును తీసుకొనిగాని ఢిల్లీరావలసియుండునని ఈ వారాంతమునకు నిజాం సమస్య ఏదోవిధముగ తేలవలసి యుండునని. మా ఢిల్లీ విలేఖరి తెలిపెను. నిజాం అంగీకరింపని పక్షమున బలప్రదర్శనము అనివార్యమె గాక అవసరముకూడ కావచ్చును. అప్పుడు సంస్థానమునందున్న ముస్లిమేతరులు రజాకార్ల, సంస్థాన పోలీసు సైనిక దళముల దుశ్చర్యల నెదుర్కొనవలసి యుండును. సరిహద్దు ప్రాంత ప్రజలు అరాచకము ప్రబలకుండ భారత పటాలముల పురోగమనమునకు అనుకూల పరిస్థితులను కల్గింపవలసి యుండును. సంస్థాన ప్రజలు, వారి ప్రతినిధులు అధికార స్వీకరణకే గాక, ప్రతి ఘటనకుకూడ తయారు కావలసి యున్నది.

## జెకోస్లావేకియాలో ఎన్నికలు

### కమ్యూనిస్టు పార్టీ విజయము ధృవపడినది

ప్రేగ్, మే 30: జెకోస్లావేకియాలో ప్రభుత్వము కమ్యూనిస్టు హస్తగతమైన తరువాత మొట్టమొదటిసారిగా నేడు జరిగిన ఎన్నికలలో మొదటినుండీ అనుకొన్న కమ్యూనిస్టుపార్టీ విజయము (నేషనల్ ఫ్రంట్) ధ్రువపడినది.

మొత్తము జిల్లాలలోని 5 వ వంతు నుండి వచ్చిన ఫలితములనుబట్టి నూటికి 89 మంది నేషనల్ ఫ్రంటుకు అనుకూలముగానూ 11 మంది మాత్రమే ప్రతికూలముగానూ ఓటు చేసినట్లు తెలిసినది. ముఖ్యముగా పారిశ్రామిక, పట్టణ ప్రాంతములలో ప్రభుత్వమునకు బల మెక్కువగా నున్నది. కాని కొన్ని గ్రామ ప్రాంతములలో సగానికి సగము బాళీపీట్లు సడివలి.

| | |
|---|---|
| నేషనల్ ఫ్రంటు | 8, 44, 192. |
| బాళీ పీట్లు | 1, 02, 029. |

ప్రస్తుత ప్రభుత్వమునకు వ్యతిరేకముగా ఓటు చేసినవారు దేశ ద్రోహులుగా పరిగణింపబడుదురను హెచ్చరికతో, రహస్యముగా ఓటు చేయుటకు వీలుగా తగిన ఏర్పాట్లు చేయకపోవుటచేత ఓటుదార్లు తమ ఇష్టప్రకారము ఓటు చేయుటకు వీలు లేకపోయినది. ఓటింగు సమయములో ఎదురుగా ఎన్నికల అధికారులు ఉండటచే ఓటుదార్లకు భయము, జంకు కలిగి ప్రభుత్వపక్షమునకే ఓటు చేయుట తప్పనిసరి అయినది.

రహస్యముగా ఓటు చేయు ఏర్పాట్లు చేయకపోవుటకు కారణము అట్టి ఏర్పాట్లు అనవసరమని ప్రభుత్వము తలచినందువలనే నని ప్రాగ్ రేడియో ప్రకటించినది.

### నూలుబట్టల పార్సెల్లు టపాద్వారా పంపుటకు అనుమతిపత్రం అనవసరం

మదరాసు, మే 29: నూలు బట్టల పార్సెల్లను రాష్ట్రంలో ఒకచోట నుండి యింకొకచోటికి ఎగుమతి చేయుటకు టపా ద్వారా పంపుటకు యిక నుండి రాష్ట్రీయ చేనేత సమితి నుండి అనుమతిపత్రం అవసరం లేదని తెలుపబడుచున్నది.

## ఇండియాకు రావలసిన స్టర్లింగు బాకీలు

### లండనులో చర్చలు

లండను, మే 30: భారతదేశమునుండి యుద్ధావసరములకై ఇంగ్లండు తెప్పించుకొన్న సరుకుల వగైరాల క్రింద రమారమి 120 కోట్ల పౌనుల మొత్తమును (అనగా పౌను 1-3 రూ. 13-8-0 మారకం రేటు॥ రమారమి 1620 కోట్ల రూపాయలను యివ్వ బాకీ లేనది. ఈ స్టర్లింగు బాకీల మొత్తమును భారతదేశానికి ఇంగ్లాండు ప్రభుత్వము ఏరీతిగా చెల్లించవలెను విషయమై లండనులో చర్చలు త్వరలో జరుగనున్నవి. ఉభయ రాజ్యాల ఖజానా వ్యవహార ప్రవీణులు సమావేశమై యీ చర్చలు చేయుచున్నారు.

భారత ప్రభుత్వ ఖజానామంత్రి ఆర్. కే. షణ్ముగం చెట్టిగారును రిజర్వుబ్యాంకు గవర్నరైన చింతామణి దేశముఖుగారును విచ్చేసిరి.

భారతదేశపు భవిష్యత్పరిశ్రమాభివృద్ధికి సంబంధించిన వ్యవహారకాండ రెండు మూడువారాలలో విశేషముగా యీప్రశ్నలు ముగింపదలంచియున్నారు.

జూనునెల 7 తేదీ నాటికి యీచర్చలు సరియైన కథపట్టులోనికి రాగలవు. అప్పుడు షణ్ముగం చెట్టిగారును, సర్ చింతామణి, దేశముఖుగారును కూడా బ్రిటిషు ఖజానా మంత్రితో ముఖాముఖిగా మాటలాడుట జరుగును. ఈలోగా భారతప్రభుత్వ ప్రతినిధివర్గము బ్రిటిషు ప్రధాని యగు ఆట్లీని ఇతర బ్రిటిష్ మంత్రులను కలిసికొని మాటలాడెదరు.

బ్రిటిషువారు యుద్ధావసరములకై భారతదేశములో నిల్వచేసిన సామగ్రులను ఇచట నిర్మించిన కొన్ని ప్రతిష్ఠాపనలను స్వతంత్ర ఇండియా ప్రభుత్వమునకు ఒప్పజెప్పి వెళ్లిపోయిరి. వీనియొక్క కిమ్మతును మదింపు కట్టి స్టర్లింగు బాకీ మొత్తములోనుండి మినహాయించవలెను. ఇదిగాక బ్రిటిషు సివిల్ మిలిటరీ ఆఫీసర్ల పింఛనులక్రింద ఇంగ్లాండు ప్రభుత్వానికి కొంతపైకం చెల్లించాలి. ఈ మొత్తం 80 లక్షల పౌనులవరకు ఉంటుంది. ఈపింఛనులను యేటేట చెల్లించుచుండుటకు బదులుగా ఏకమొత్తముగా చెల్లించి బాకీ ఫయిసలు చేసికోవలెనని ఇండియా గవర్నమెంటు కోరుచున్నది.

భారతప్రభుత్వ ఖజానామంత్రి పార్కు లేనులోని హోటలులో మకాము వేసియున్నారు.

ఈ స్టర్లింగుబాకీలు యుద్ధంకోసం ఒక ప్రభుత్వం ఇంకొకప్రభుత్వానికి యిచ్చిన అప్పుకాదు అనిన్ని కొందరు వాటాదార్లతో చేరియున్న రిజర్వుబ్యాంకు వ్యాపారసరళిగా తనకు రావలసిన బాకీమొత్తమును ఇంగ్లాండుబ్యాంకులో నిల్వఉంచుకొన్నది కనుక రిజర్వుబ్యాంకుకు ఎప్పుడు యిష్టమైతే అప్పుడు ఆ పైకమును తీసికోవచ్చు. రిజర్వుబ్యాంకుకు రావలసిన బాకీమొత్తములు తగ్గించుటకు ఇండియాప్రభుత్వానికి అధికారము లేదుఅని డా॥ షణ్ముగం చెట్టిగారు అన్నారు. భారతదేశానికి యంత్రసామగ్రులు చాలా అవసరము. నదులకు ఆనకట్టలుకట్టి జలపాతమునుండి విద్యుచ్ఛక్తిని ఉత్పత్తిచేయవలసి యున్నది. యీసామగ్రులకు చాలా యంత్రాలు కావాలి.

ప్రయివేటు వ్యాపారస్థులు కొన్ని యంత్రాలకు 2, 3 ఏండ్ల క్రింద ఆర్డర్లు ఇచ్చారు. కాని యింతవరకు అవి సప్లయి కాలేదు. భారతదేశావసరములకు అనుగుణముగా బ్రిటిషు పారిశ్రామికులు తమ ఉత్పత్తిని వృద్ధిచేయవలెను. బ్రిటిషువారి ఉత్పత్తి చాలా యెక్కువైనది. అందులో అల్పాంశమే భారతదేశానికి కావాలి. బ్రిటిషువారు యేగరలకు సప్లయిచేయగల రనేది అంతచిక్కు ప్రశ్న కాదు. అని షణ్ముగం చెట్టిగారు చెప్పిరి.

భారత ప్రభుత్వమతిరఫున యీచర్చలకై ఇంగ్లండుకు వెళ్ళిన రాయబారవర్గములో సర్ పురుషోత్తమదాసు, శాంతూదాసుగారు (గొప్ప కోటీశ్వరుడు రిజర్వు బ్యాంకు డైరెక్టరులలో నొకడు) సర్ వి. టి. కృష్ణమాచారి (ఉదయ పూర్ సంస్థానపు సలహాదారు) రాజ్యాంగ పరిషత్తు సభ్యులైన టి. టి. కృష్ణమాచారి) భారత వాణిజ్యసంఘములోని లాల్జీ మెహరోత్రా గారు కలరు.

## "అగ్రరాజ్యాలదురాశకు ఆస్ట్రియా బలి"

వియన్నా, మే 30: అగ్రరాజ్యముల దురాశకు ఆస్ట్రియా బలియైపోవుచున్నదని, దానిని మనము నిరోధింపలేము నని వాన్సెలర్ లిబెట్సాలు నేడు ఒక బహిరంగ సభలో చెప్పెను. ఆస్ట్రియాపై మిత్రభాగములేని రష్యాకూడ ఆస్ట్రియాలో ఇకనుండు అగ్రరాజ్య వైనికాక్రమణము అనవసరమని ప్రకటించినదని ఆస్ట్రియన్ వార్తలపత్రిక యునైటెడ్ ప్రెస్ వారు పేర్కొనుచున్నది. అర్థములేదనీకూడ లిబెట్సాలు అన్నాడు.

## రష్యాపై నిందారోపణలు

### అంతర్జాతీయ ఒడంబడికల ఉల్లంఘనము

వాషింగటను, మే 30: కొరియా మంచూరియా, జర్మనీ ఆస్ట్రియా, టూర్పు అయిరోపాఖండపు ఆగ్నేయ అయిరోపాఖండపు రాజ్యాలు- వీటి విషయములో వ్రాసికొనబడిన ఒడంబడికలను 37 సందర్భములలో రష్యా ఉల్లంఘించినదని అమెరికా విదేశాంగ శాఖవారు వివరిస్తూ ఆయా సందర్భముల జాబితా నొకదానిని తయారుచేసిరి.

ఎన్నికలు నిరాటంకంగా జరుగనీయక పోలెండుయొక్క స్వదేశీయ వ్యవహారములలో రష్యా కల్పించుకొని ఆ ఎన్నికలయందు జోక్యము కలుగజేసికొనెను. జర్మనీరాజ్యమును ఏకరాజ్యముగా పరిగణించవలెనని దానిని ఆక్రమించిన 4 మిత్రరాజ్యాలు ఒడంబడిక చేసికొనెను. కాని, అందుకు వ్యతిరేకంగా రష్యా వ్యవహరించింది.

### జేమ్సుబిర్నెస్ ఉద్బోధ

న్యూయార్కు, మే 30: ఇదివరలో అమెరికా ప్రభుత్వ విదేశాంగ కార్యదర్శిగా నుండిన జేమ్సు బిర్నెస్‌గారు రాక్ హిల్ నగరమున్న విన్‌థూప్ కాలేజీలో ఉపన్యసిస్తూ యిలాఅన్నారు.

రష్యాతో అమెరికాప్రభుత్వము పరస్పర సామరస్యమునకై సంప్రతింపులు సాగింపవచ్చును కాని, యితర మిత్రరాజ్యాలకు సంబంధించిన వ్యవహారాలు యీ సంప్రతింపు సమాలోచనలలోనికి రాకూడదు.

అమెరికా మాత్రము యీలోగా తన సైనికాభివృద్ధి కార్యక్రమమును స్వదేశరక్షణ కార్యక్రమమును సాగించుచునే యుండవచ్చును. పూర్వమొక రెడ్ ఇండియను తెగనాయకుడు అన్నట్లుగా:

నన్ను మొదటిసారిగా నీవు మోసంచేస్తే నిన్ను ఛీ అనాలి. నన్ను రెండోసారి మోసా నీవు మోసం చేస్తే నన్ను నేనే ఛీ అనుకోవాలి. ఈ ఉపదేశం మనస్సులో ఉంచుకొని రష్యాతో అమెరికా సంప్రతింపవలెను.

ఇటీవలరష్యా ప్రభుత్వము సమాలోచనల గూర్చి కొంత రగడయును, ఆర్భాట ప్రసంగమును స్వాభిలాష సూచనగా చేసెను. ఇదంతా రష్యావారి బూటకంకాదు. రష్యావారితత్వ మేమనగా పోరాటంతో నిమిత్తము లేకుండా ఎంతవరకు ముందుకు విస్తరించుకొని రావచ్చునో అంతవరకు ముందుకు చొచ్చుకొని వస్తారు. ప్రజాస్వామ్య రాజ్యాలవారు ఇక రష్యా ఆట సాగకుండా అడ్డగించినట్లయితే అటుపిమ్మట తమ బెదరింపులను బూకరింపును చాలించి సమాధానపద్ధతిగా సంప్రతింపుల ప్రస్తక్తికి వస్తారు. ఇది రష్యా అవలంబించెడి విజృంభణ పద్ధతి.

### "ప్రావ్‌డా" తీవ్రఆరోపణ

లండన్, మే 30: అంతర్జాతీయశాంతికి నిర్దిష్ట కార్యక్రమంతో పనిచేయవలెనని ఆలోచనగాని, ప్రజాస్వామ్య సూత్రములు ఆధారముగా పరస్పర స్నేహసహకారములను పెంపొందించుకోవలెనని ఆసక్తిగాని అమెరికను నాయకులకు లేనేలేదని రష్యన్ దినపత్రిక "ప్రావ్‌డా" నేడు తీవ్ర ఆరోపణచేసినది. హెన్రీవాలెస్ ఇటీవలవ్రాసిన బహిరంగలేఖకు స్టాలిన్ యిచ్చిన సమాధానముపై వ్యాఖ్యానించుచు" ఈ సమాధానము అన్ని దేశములలోను సంతృప్తిని, ఆశాభావమును కల్పించినది. చారిత్రాత్మకమైన స్టాలిన్ సమాధానము, సోవియెట్ యూనియన్ మొదటనుండీ శాంతి కొఱకు ఎంత తాపత్రయ పడుచున్నదో తెలుపుటేగాక, ప్రపంచశాంతి కొఱకు నిర్దిష్ట కార్యక్రమమునుకూడ చూపుచున్నది." అని ప్రావ్‌డా వివరించినది.

## "భాషా రాష్ట్రస్థాపన సత్వరమే జరగాలి"

### కాంగ్రెస్ కార్యవర్గానికి బెంగాల్ కాంగ్రెస్ సూచన

మిన్నపూర్, మే 30: భాష, సంస్కృతి ప్రాతిపదికలుగా రాష్ట్రములను పునర్నిర్మించవలెనని, ఏమాత్రమూ ఆలస్యముచేయకూడదని కాంగ్రెస్ కార్యవర్గమును కోరుచు పశ్చిమ బెంగాల్ రాష్ట్రకాంగ్రెస్ కమిటీ సమావేశము నేడు తీర్మానించినది. సంకుచితమయిన రాష్ట్రీయ దురభిమానమును సభవారు ఖండించిరి. పశ్చిమ బెంగాల్ కార్మిక శాఖమంత్రి, రాష్ట్రకాంగ్రెస్ కార్యదర్శియైన కాళీపాద ముఖర్జీగారు కథనమును వివరించుచు తూర్పు, పశ్చిమ బెంగాల్ కాంగ్రెస్‌వారులు పూరస్యము పెంపొందింపుకోవలెనని ఉద్బోధించెను.

## హైద్రాబాదు సమస్యను తక్షణమే పరిష్కరింపవలెను

### సోషలిస్టుల విజ్ఞప్తి

చెన్నపట్నం, మే 31: "భారత ప్రభుత్వము హైదరాబాదుప్రభుత్వముతో సంప్రదింపులు జరిపి, రాజీమార్గమును పెదుకుచున్నది. ఈ రాజీమార్గము చాలా ప్రమాదకరమైనది. కాంగ్రెసు, ముస్లిం లీగుతో రాజీపడుటవలన దేశవిభజన జరిగి, ప్రజల కత్యంతమయిన హాని సంభవించినది. కాన హైదరాబాదు సమస్యను ప్రజానుకూలముగ తక్షణమే పరిష్కరింపవలెను" అని తమిళజనత సంపాదకుడు శ్రీ వి. రాధాకృష్ణన్ నిన్న సాయంకాలము హైదరాబాదు వారసంధర్భమున తిలక్ ఘాట్‌లో ఉపన్యసించుచూ చెప్పెను.

శ్రీ రాధాకృష్ణన్, హైదరాబాదులో ప్రజాస్వతంత్రతకు స్థితులను సత్వరమే పరిష్కరింపకుండుటచే జరుగుచున్న విపరీతఫలితములను వివరించుచూ, దేశమంతటా ముస్లిం నాయకులు నైజాం దుష్పరిపాలనను ఖండించుచుండుట సంతోషకరముగనున్నదనిరి. ఈ సమస్య మత సమస్యగా పరిణమించుచున్నది. ప్రజలందరూ, నైజాం చర్యలను గర్హించుచున్నారు. దక్షిణదేశ ముస్లిం లందరూ, హైదరాబాదు ప్రజాపోరాటమునకు సహాయపడవలెను అని రాధాకృష్ణగారు విన్నవించిరి.

శ్రీయుతులు వడివేలు, సుబ్రహ్మణ్యం, కన్నప్ప, శంకరన్‌గారలుకూడ, హైదరాబాదు ప్రజాపోరాటమునకు ప్రజలందరూ సహాయపడవలెనని ఉపన్యసించిరి.

## ద. ఇ. రైల్వే కార్మికసంఘం

దక్షిణ ఇండియా రైల్వే జనరలు మేనేజరు, డిప్టీ మేనేజరు కార్మికసంఘం కార్యవర్గ సభ్యులతో 10 తేదీన చర్చించిరి. ఇంజను డ్రైవరులు ఫైరుమను సమ్మె చేసినపుడు, కార్మికసంఘం వారిని కంట్రోలు చేయజాలనపుడు, సదరు కార్మికసంఘమును, రైల్వే అధికారులు ఎందుకు గుర్తించాలని ప్రశ్నించిరి. 13వ తేదీన అధికారులు లేఖలో కార్మికసంఘాన్ని సక్రమమయినదిగా గుర్తించుట ఏల మానివేయరాదని సంజాయిషీ కోరిరి. దక్షిణ ఇండియా రైల్వే కార్మిక సంఘంవారు జవాబు పంపుచు డ్రైవరులసమ్మె సక్రమమయినదేయని. ప్రస్తుతమున్న ఇండియా ప్రభుత్వం ధనికవర్గాల కనుకూలమయిన ప్రభుత్వమని ఏమోమో నిందలు మోపుతు వ్రాసిరి. కనుక జరుగుచున్న డ్రైవరుల సమ్మె యీ కార్మికసంఘం ప్రోత్సాహం వల్లనే జరుగుచున్నదని ఎంచి, అధికారులు సదరు సంఘాన్ని సక్రమమయినదిగ గుర్తించుట మానుటగూర్చి ఆలోచిస్తున్నారు. అని జనరలు మేనేజరుగారు తెలిపిరి.

### మదరాసులో సభల నిషేధం

మదరాసులో సభల నిషేధం ఉత్తరువు ఏప్రిలు 8వ తేదీన జారీచేయబడినది జులయి 31 వరకు అమలునందుండునని కమిషనరుగారు నేడు ప్రకటించిరి.

### నేషనలు సేవింగ్సు సర్టిఫికేట్లు

జూను 1వ తేదీనుండి నేషనలు సేవింగ్సు సర్టిఫికేట్లు అమ్ముటకు ఏజెంట్లుండరు. ఇదివరకు నియమింపబడిన ఏజెంట్లు సర్టిఫికేటులను విక్రయించరాదనియు, విక్రయించినా కమిషను యివ్వరనియు ఇండియా ప్రభుత్వంవారు ప్రకటించిరి.

## సి.వి.హెచ్. రావుగారు

### ప్రచురణశాఖ డైరక్టరు పదవినుండి తొలగింపు

మదరాసు ప్రభుత్వంవారు, ప్రచురణశాఖ డైరక్టరుగనున్న శ్రీ సి. వి. హనుమంతరావుగారిని ఉద్యోగంనుండి తొలగించినట్లు, ఉత్తరువుల జారీచేసిరి. అందు కారణమేమియు తెలుపలేదు. డిప్టీడైరక్టరయిన కె. ద్రవ్యంగారికి ఛార్జి యిమ్మని మాత్రం అందు సూచింపబడెను.

వీరు కాంగ్రెసు మంత్రివర్గం ఏర్పడినపుడు 22 నెలల క్రిందట యీ ఉద్యోగంలో 3 సం॥ల కంట్రాక్టుపై నియమింపబడిరి. వీరికిబదులు యింకొకరు నియమింపబడుదురని, మంత్రి భక్తవత్సలంగారు చెప్పిరి. ప్రచురణశాఖ మొదట మంత్రి సీతారామరెడ్డిగారి పాలనక్రింద నుండెను. ఇపుడిల భక్తవత్సలంగారికి మారింది.

### వీడ్కోలు విందు

శ్రీ హనుమంతరావుగారు నేడు ఛార్జి యిచ్చివేసిరి. కోటలో చేరియున్న పత్రికా విలేఖరులందరు వారికి వీడ్కోలు విందొసంగి, డైరక్టరుగా నున్నపుడు వారు పత్రికలకు చేసిన సహాయమునకు కృతజ్ఞత తెలిసి, ఆకస్మికముగా వారిపదవిని విడచిపోవలసి వచ్చినందుకు విచారము వెలిపిరి.

## బెంగాల్-బీహారు సరిహద్దు సమస్య

### డాక్టరు బి. సి. రాయ్‌కి బీహార్ ప్రధాని సమాధానము

పాట్నా, మే 30: బీహారు-బెంగాలు సరిహద్దు సమస్యను యెందుకు లేవదీసిరో తనకు బోధపడకున్నదని, అందుకు కారణమేమీ తనకు కనిపించుటలేదనీ బీహారు ప్రధాని శ్రీ కృష్ణసింహాగారు పశ్చిమ బెంగాలు ప్రధాని డా॥ బి. సి. రాయ్‌గారికి తెలిపిరని తెలియుచున్నది.

బెంగాలు బీహారు సరిహద్దులనుగూర్చి రెండు రాష్ట్రములను పునర్నిర్మించుటకై త్వరలో ఉభయరాష్ట్రముల ప్రతినిధులు సమావేశమగుట ఉచితమని డా॥ రాయ్‌గారు బీహారుప్రధానికి సూచించెనని యిటీవల ప్రకటింపబడెను. (ఆ. ప్రె.)

## సర్దార్ పటేల్ స్వస్థత

న్యూఢిల్లీ, మే 30: డా॥ జీవరాజ్ మెహతా, డా॥ గిల్డర్‌గారలు నిన్న ఢేరాడూనులో సర్దార్ పటేల్‌గారిని పరీక్షించిరి. ఉపప్రధాని ఆరోగ్యము సంతృప్తికరముగా అభివృద్ధిజెందినదని, ఆయన మామూలు పనులు చేసికొను స్థితిలో నున్నాడని తెలియుచున్నది. ఐనప్పటికి విశేషముగా శ్రమింపవలదని వైద్యులు ఆయనకు సలహా నొసంగియున్నారు. అ. ప్రె.

## ఆసామ్ ముస్లిమ్ లీగు రద్దు

గౌహతీ, మే 30: ఆసామ్ ముస్లిమ్‌లీగు రద్దయినది.

ఆసామ్‌ముస్లిమ్‌లీగును రద్దుచేయవలెనను తీర్మానమును సదరు సంస్థకార్యవర్గము వారు నేడు ఆమోదించిరి. రాష్ట్రీయ ముస్లిములీగు అధ్యక్షుడు అబ్దుల్లా నూరుల్ హక్ అగ్రాసనాధిపత్యము వహించెను. నూరుల్ హక్‌గారు పత్రికలకు ఒక ప్రకటనగావించుచు భారత యూనియను నందలి ప్రస్తుత రాజకీయపరిస్థితులలో ఘతసంస్థలుండరాదని చెప్పిరి. కోపకారణ మెంతయుండినను ఆసామ్ మహమ్మదీయులు ధైర్యమును, నిశ్చలభావమును చూపియుండిరని గాంధిమహాత్ముని అహింసా సిద్ధాంతమును పూర్తిగా అనుసరించి, ప్రపంచములో ఆసామ్ ఖ్యాతి నిలువబెట్టిరని చెప్పిరి. ఆసామ్ ముస్లిములకు న్యాయము చేయవలెనని వాక్కుగారు అధికారములో నున్న పక్షమువారిని కోరుచున్నారు.

అ. ప్రె.

## సౌరాష్ట్ర ప్రభుత్వము

రాజకోట, మే 30: సౌరాష్ట్ర మునందలి మునిసిపాలిటీలకు ఆదర్శప్రాయమైన అంగనిర్మాణము నేర్పరచుటకు నియమింపబడిన ఉపసంఘము నివేదికనంపెనని మోటారువాహనాల్, వాటర్‌వర్క్సు, విద్యుచ్ఛక్తి సరఫరా, ప్రజారోగ్యము మునిసిపాలిటీల అధీనమునుండవలెనని ఈ నివేదిక తెలిపెనని సౌరాష్ట్ర ప్రభుత్వమువారు ప్రకటించుచున్నారు. ఈ అంగనిర్మాణము బొంబాయిజిల్లా మునిసిపల్ చట్టమునుసరించుచున్నది.

భారత రాజ్యాంగ పరిషత్తుకు నూతన సభ్యులను పంపు సౌరాష్ట్ర ప్రభుత్వము వారు సంకల్పించుచున్నారు. అ. ప్రె.

## ఇండియా దక్షిణాఫ్రికా రౌండుటేబుల్ చర్చలు

### అవసరమని నెటాల్ కాంగ్రెస్ తీర్మానం

డర్బన్, మే 31: దక్షిణాఫ్రికా ఎన్నికలలో నేషనలిస్టుపార్టీ పొందిన విజయమువలన కలుగబోవు ఫలితములనుగూర్చి విచారించుటకు సమావేశమైన నేటాల్ భారతీయ కాంగ్రెస్ సభలో "ఇండియాతో దక్షిణాఫ్రికా ప్రభుత్వము రౌండు టేబిలు సమావేశము జరుపవలెననుకు ఒక తీర్మానము" చర్చకొంత ప్రతిపాదింపబడెను. వైద్యులోనున్న డా॥ జి. నాయకరుబదులు డా॥ బి. టి. చెట్టి కాంగ్రెసుసభ కధ్యక్షతవహించెను.

డా॥ మలానప్రభుత్వము స్వట్సు ప్రభుత్వముకంటె మరింత ఎక్కువగా భారతీయులపై కాఠిన్యము వహించునని ఒక బలమైనఉహ వ్యాపించినదనీ, కాని ప్రతిపక్షముగానున్న పార్టీ ప్రభుత్వములోనికి రాగానే తన పూర్వపక్షపైఖరిని విస్మరించుట సూచనలేదనీ బి. టి. చెట్టి ప్రసంగించెను.

ఏషియాటిక్ భూమిశాసనచట్టమును, భారత ప్రాతినిధ్యపు చట్టమును రద్దుచేసినగాని రౌండుటేబిలు సమావేశము జరుగరాదని ఇంతవరకూ వాదించుచున్న కాంగ్రెస్ ఇప్పుడు తక్షణ సమావేశము జరగవలెనని కోరుచున్నది.

## దూరప్రాచ్య ఆర్థిక సంఘ సభ

### వివిధదేశాల ప్రతినిధుల రాక

ఉదకమండలం, మే 31: ఇక్కడ జరుగు ఆసియా, దూరప్రాచ్య రాజ్యాల ఐక్యరాజ్యసమితి ఆర్థికసంఘ సమావేశంలో పాల్గొనడానికి బర్మా, ఫిలిప్పీనుల ప్రతినిధులు తప్ప మిగతా దేశాల ప్రతినిధులందరూ ఈ ఉదయం, నిన్న చేరారు. బర్మా, ఫిలిప్పీన్ ప్రతినిధులు ఈ సాయంత్రానికి ఊటీ చేరుతారని తెలుస్తున్నది.

### వివిధదేశాల ప్రతినిధులు

ఆస్ట్రేలియా: ప్రధాన ప్రతినిధి: ఇ. ఇ. వార్డు (ఫిలిప్పీన్సులో ఆస్ట్రేలియా ఆక్టింగ్ కన్సల్ జనరల్); ప్రత్యామ్నాయ ప్రతినిధులు: జె.డి.పీటర్ బ్రిడ్జి; ఏ.టి. ఐ. సాన్ (అసిస్టెంట్ ఆస్ట్రేలియన్ ట్రేడ్ కమిషనర్, కలకత్తా): వీరి సహాయోద్యోగి: ఫిట్జెరాల్డ్.

చైనా: ప్రధాన ప్రతినిధులు: డా॥ సి. ఎం. లీ; డా॥ సన్, డా॥ ఛి; డా॥ లిక్. నిపుణులు: డా॥ పి. కె. చాంగ్, డా॥ టాన్, సెక్రటరీ: హ్యూ, ఇంకా ఇద్దరు.

ఫ్రాన్సు: ప్రధాన ప్రతినిధి: ఎం. హెచ్చి. సి. మాక్స్, ఎం. ఎల్. రోసెన్ ఫీల్డ్; ఎం. ఆర్. డ్యూచినీ; మిల్‌డెయిలాంట్; డోయన్‌క్వాన్‌టాన్.

కాంబోడియా: ఎస్. ఇ. పోయెన్ సాయిసాన్; (ప్రధాన ప్రతినిధి) ఎస్. ఇ. థొన్నాక్, ఎస్. ఎ. నొరొడం పురిస్సారా;

లాయోస్: ఎస్.ఇ. బాంగ్ సోవన్నావాంగ్; ఎస్. ఇ. కావొరా వాంగ్; లీక్ హోయంగ్ ఎం. ఇస్‌పెంగ్.

ఇండియా: ప్రధాన ప్రతినిధి జాన్ మత్తయి; ప్రత్యామ్నాయం: హెచ్చి. సీతారామరెడ్డి; ఇంకా: ఎస్.ఏ.వెంకట్రామన్; ఎస్. ఆర్. సేన్, సి. పి. దేశాయి; ఎస్. చక్రవర్తి; డా॥ ఎస్. ఎస్. రాయ్; బి. శివరావు, ఎం. అనంతశయనం అయ్యంగార్ (రాజ్యాంగ పరిషత్ సభ్యులు) సర్ జే. సి. ఘోష్, (పరిశ్రమల డైరెక్టర్ జనరల్ ఇండియా ప్రభుత్వం,

న్యూజీలెండు: ప్రధాన ప్రతినిధి: బ్రిగడీర్ హంట్; ప్రత్యామ్నాయం: ఆర్. ఆర్. కన్నింగ్ హాం.

బ్రిటన్: ప్రధాన ప్రతినిధి: సర్ ఆంథ్రూక్లో; ప్రత్యామ్నాయం: పి. జె. హెచ్చి. ప్లెంట్; సలహాదార్లు; ఇతర సభ్యులు: కె. టి. హారిసన్; కె. ఇ. మెకంజీ; జె. ఏ. బిర్డ్; కె. కె. ఆర్; కన్య: రీఫ్సనతి; స్కెడ్లీ కన్య; ఎలానార్ హిండర్.

అమెరికా: ప్రధాన ప్రతినిధి; గ్రెడీ: సలహాదార్లు; ప్రత్యామ్నాయ సభ్యులు: థామ్సాల్ జే; జెమ్సరాస్; బ్లాండ్ కాల్టర్; రూత్ బుషాల్జ్‌కన్య; యూజిని యరి చర్క్స్‌కన్య; విలియమ్ ఇంజెన్సన్ కన్య.

రష్యా: ప్రధాన ప్రతినిధి: రాయభార కిరీల్‌నోవికోవ్; ప

# జమీందారీ భూములను రైత్వారీ భూములుగా మార్చుటకు శాసనం

## జాయింట్ సెలెక్టుకమిటీ సవరణలతో తయారైన ప్రభుత్వ బిల్లు ముసాయిదా

### ఈనాందారులకు, జమీందారులకు పరిహారం ఇవ్వడానికి సంబంధించిన షరతులు

మద్రాసురాష్ట్రములోని పర్మనెంటు సెటిల్మెంటును రద్దుచేయుటకొరకును పర్మనెంటు సెటిల్మెంటుగల ఎస్టేట్లలోను, మరికొన్ని యితర ఎస్టేట్లలోను భూస్వాములకుగల కొన్ని హక్కులను ప్రభుత్వము తీసికొనుటకును అట్టి ఎస్టేట్లలో రైత్వారీ సెటిల్మెంటును ప్రవేశపెట్టుటకొరకును ఏర్పడినచట్టము ముసాయిదా తయారైనట్లు తెలియుచున్నది. 4 వ తేదీన జాయింటు సెలెక్ట కమిటి తిరిగి సమావేశమగును. ఈ ముసాయిదా బిల్లునుపరిశీలించి ఎక్కడైనా ఒకటి రెండు సవరణలు అవసరమైతే చేసి ఆమోదించును. ఆ తరువాత గెజెట్‌లో ప్రకటింపబడును. ఈబిల్లులోని పరిహారము చెల్లింపు, మినహాయింపు, ఇనాములకు పరిహారము, మినహాయింపు వగైరా షరతులను ఇచ్చట ప్రచురిస్తున్నాము. ప్రధానంగా పెద్దిడి అయిన బిల్లుకూ, ఈ బిల్లుకూ ఈషరతులలోనే ప్రధానమైన తేడా లున్నవి.

ఈ చట్టముప్రకారముగా భూస్వాముల హక్కులను కొన్నింటిని తీసికొనినందుకై వారికి యివ్వవలసిన నష్టపరిహారమును నిర్ణయించేవిధము, దాని నిర్ధారణ, దాని నిచెల్లించువిధము యీ చట్టములోని 6, 7, 8, 9 సెక్షనులలో వివరింపబడెను.

కాంపెన్సేషను (పరిహార మొత్తము) ఎస్టేటు గ్రామమొత్తమువిూద లెక్క కట్టబడును గాని, అందులో చేరియున్న లెక్కేతరు హక్కుదారుల భూమగతినిబట్టి వేక్క కట్టబడదు.

అట్టి ఎస్టేటు గ్రామమువల్ల సాలీనా వసూలుకాగల నికరమైన వరుంబడి ముందుగా నిర్ణయింపబడును,

జమీందారి ఎస్టేటు గ్రామాల విషయములో అట్టి నికరమైన వరుంబడి యీ క్రింది రీతిగా గుణింపబడును.

ఎస్టేటుగ్రామంలోని భూములకు (లంకభూములు సహా) రైత్వారీ శిస్తు డిమాండు ఎంత ఉండునో మదింపు చేయబడును. అట్టి డిమాండు మొత్తంలో పూర్తి వంతు నికర వరుంబడిగా ఎంచబడును.

లంకభూముల విషయములో ఒక రైతుగాని భూస్వామిగాని ప్రత్యేకంగా రైత్వారీ పట్టా పొందుటకు అర్హుడై యుండని సందర్భములో అట్టి లంక భూములవల్ల వచ్చేడి సాలు సరి సగటు ఆదాయంలో మూడోవంతు నికరమైన వరుంబడిగా ఎంచబడును.

ఎస్టేటులోని ఇతర చిల్లరబాపతుల అయిదజులవల్ల వచ్చేడి వరుంబడిలో మూడోవంతు నికరమైన రాబడిగా ఎంచబడును. కాని రైత్వారీ పట్టా పొందదగిన వారి భూముల అయిదజు ఇందులో చేరదు.

జమీందారీలో చేరిన యీనాం గ్రామములోనుండు యీనాందారు జమీందారుకు చెల్లించే జోడీ, కట్టుబడి వగైరా మొత్తములు ఏవైనా ఉంటే వాటిని మినహాయించవలెను. అయితే ఆరీతిగా మినహాయించే మొత్తము రైత్వారీ డిమాండు ప్రమాణము ననుసరించి యీనాందారులు రెవుక్కు మెట్టు రాణ్డిగా లెక్క తేల్చబడిన మొత్తములో సగమునకు మించిన మొత్తముగా ఉండకూడదు.

#### లోపాయికారీ యీనాం

1802 సం॥ కు పూర్వంగాని, పర్మనెంటు సెటిల్మెంటుకు పూర్వంగాని, పెంపకరీ సెటిల్మెంటుకు పూర్వంగాని దానమివ్వబడిన లోపాయికారీ యీనాం (యీనాంలోని అంతర్భాగమైన మరొక యీనాం) ఉన్నయెడల అట్టి అంతర్గత యీనాం భూములకుకూడా పైజెప్పిన విధముగానే నికర రాబడి లెక్కకట్టబడును.

#### కాంపెన్సేషను (పరిహారమొత్తం) యొక్క నిర్ణయ విధానము

దేవాదాయ, ధర్మాదాయములుయీనాముల విషయములోతప్ప రిదిరర ఎస్టేట్ల విషయంలో భూస్వాములకు యీక్రిందిరీతిగా కాంపెన్సేషను (పరిహారము) లెక్కకట్టి యివ్వవలసియున్నది.

(1) నికరమైన రాబడి రూ 1,000 లకు మించని యెడల దానికి 25 రెట్లు పరిహారము కాంపెన్సేషనుగా యివ్వబడును.

(2) నికరాదాయము రూ 1,000 మించి రూ 3,000 వరకు గల యెడల దానికి 22½ రెట్లుగాని, రూ 2,000 గాని ఏది హెచ్చు లెక్క అయితే అది యివ్వబడును.

(3) నికరాదాయము రూ 3 వేలకు మించి రూ 20,000 కు మించనియెడల, దానికి 20 రెట్లుగాని, రూ 67,500 లు గాని ఏది హెచ్చులెక్కయితే అది ఇవ్వబడును.

(4) నికరాదాయము రూ 20 వేలకు మించి రూ 50 వేలకు మించని యెడల దానికి 17½ రెట్లు గాని రూ 4 లక్షలు గాని ఏది హెచ్చు లెక్క అయితే అది యివ్వబడును.

(5) రూ 50 వేలకు మించి రూ 1 లక్షకు మించని యెడల 15 రెట్లుగాని రూ 8,75,000 గాని ఏది హెచ్చులెక్క అయితే అది యివ్వబడును.

(6) రూ 1 లక్షకు మించిన నికరాదాయములుగల ఎస్టేట్ల విషయములో దానికి 12½ రెట్లు గాని, రూ 15 లక్షలుగాని ఏది హెచ్చు లెక్క అయితే అది యివ్వబడును.

#### దేవాదాయ ధర్మాదాయము కాంపెన్సేషను

ఏయీనాము గ్రామమైనను దేవాదాయ ధర్మాదాయమై యున్న యెడల అట్టి గ్రామములవల్ల అట్టి ధర్మసంస్థకు సాలీనా ఎంత నికరాదాయము (పై చెప్పినరీతిగా లెక్క కట్టబడిన పిమ్మట లెక్క తేలినదో అంత నికరాదాయము) ప్రతిసంవత్సరము ప్రభుత్వము వారిచే ఆ ధర్మసంస్థకు తప్పకుండా అల్లిపన్నుగా యివ్వబడుచుండును.

కాని, పై రీతిగా లెక్క కట్టబడిన రైత్వారీ డిమాండు ప్రకారముగా గుణింపబడిన నికరాదాయమొత్తము సదరు సంస్థకు గత 5 సం॥లలోను ఆ యీనాం గ్రామము వల్ల వచ్చిన సగటు ఆయదజుకంటె తక్కువైన యెడల, ఆ తేడా మొత్తమును ఆ సంస్థకు గవర్నమెంటువారే ప్రతిసంవత్సరం యివ్వగలరు.

ఆధర్మసంస్థ ఉన్నంతకాలము ఆరీతిగా గవర్నమెంటువారిచే యివ్వబడుచుండును.

కాని సర్వీసు యీనాముల విషయములో యిది వర్తించదు.

#### నిర్ధారణ క్రమము

ఏ యెస్టేటు గ్రామమైనను రైత్వారీ గ్రామంగా ప్రకటింపబడినపిమ్మట సదరు యెస్టేటుగ్రామముయొక్క నికరాదాయము ఏవిధంగా లెక్కకట్టబడెనో వివరించెడి వివరణ పత్రముకొరకై సెటిల్మెంటు ఆఫీసరుకు భూస్వామి దరఖాస్తు చేసికోవచ్చును. ప్రకటన తేదీనుండి 3 మాసాలలోగా దరఖాస్తుచేసికోవచ్చును. అటుపిమ్మట సదరు భూస్వామి ఏదైన విషయములను రెప్పగొనుటకు అవకాశ మిచ్చును. అటుపిమ్మట సెటిల్మెంటు ఆఫీసరు తన ఆర్డరు జారీచేయును.

దానిమీద రెవిన్యూబోర్డుకు అప్పీలు చేసికోవచ్చును. దానికైనా అప్పీలులేదు.

కాంపెన్సేషను ఏవిధముగా చెల్లింపబడునదే విషయములో రాష్ట్రీయ శాసన సభవారు ఆమోదించెడి రూల్సు ననుసరించి కాంపెన్సేషను చెల్లింపబడును.

ట్రిబ్యునల్‌యొక్క (విచారణముంటే యొక్క) ఆఫీసులో ఆయా యెస్టేటు గ్రామంతాలకు కాంపెన్సేషను మొత్తం గవర్నమెంటువారిచే చెల్లింపబడి డిపాజిట్టుగా ఉంచబడును.

అందులోనిభాగము ఎవరెవరికి చెందవలెనో అట్లు వారందరును విచారణమంటే లికి దరఖాస్తు చేసికోవలెను. సర్కారువారు డిపాజిట్లు మొత్తమును డిపాజిట్లు చేసిన 6 మాసాలలోగా అట్టి దరఖాస్తు చేసికోవలెను. అలా 6 మాసాలలోగా ఏ బాధలు చేసికొనని దరఖాస్తు చెల్లనిదగును.

---

## జగన్నాథపురంలో అగ్నిప్రమాదం

### 270 యిండ్లు పరశురామప్రీతి

నిడదవోలు, మే 29 : ఇక్కడకు సుమారు 6 మైళ్ల దూరములో నున్న జగన్నాథపురం గ్రామంలో యీ నెల 21 న అగ్నిప్రమాదం సంభవించి, 270 హరిజన గృహములు దహనమైపోయినవి. పీడితులు బీదవారు. స్వ. వి.

## తుపాకి ప్రమాదం

కర్నూలు, మే 31 : పార్జంటు రంగస్వామిగారు (అరకు రిజర్వుపోలీసు) తన యింట గుండ్లు పారుచేసిన తుపాకిని ఒక చోటనుంచగా, అకస్మాత్తుగా అది ప్రేలి, ఎదురుగానున్న 12 సంవత్సరముల బాలుడు, అతని మేనల్లుడు తలలోనుండి గుండు పోయి, వెంటనే ఆ బాలుడు చనిపోయెను.

---

## మంత్రి శ్రీ వి. కూర్మయ్యగారి పర్యటన

మదరాసు, మే 31 : మంత్రి శ్రీ వి. కూర్మయ్యగారు జూన్ 2 వ తేదీరాత్రి కలకత్తా మెయిలులో బయలుదేరి తెనాలి, చేపట్లా, భట్టిప్రోలు, కాపూరు, జాలది, పరకాలపాడు, సంటూరు, నూమిడిపల్లి, మునుపల్లి, బాపట్ల, వాడ్రేవు, చీరాల మొదలగు స్థలములకు జూన్ 3, 4, 5 తేదీలలో వెళ్ళి 6 వ తేదీ ఉదయం మదరాసుకు తిరిగి వస్తారు.

శ్రీ వి. వెంకటకృష్ణయ్య బి. ఎ; స్టాన్లీ మెడికల్ కాలేజీ విద్యార్థినీ, శ్రీయుత నాగిరెడ్డిగారి కుమార్తె 31 ఉదయం, మైలాపూరు దేవాలయములో వివాహం జరిగినది.

## నైజాం మంత్రుల దీర్ఘ సమాలోచనలు

హైదరాబాద్, మే 30 : నైజాం మంత్రివర్గ అత్యవసర సమావేశాలు ఇటీవల అనుదినము వరసగా జరుగుచున్నవి. ఇండియా హైదరాబాద్ సమస్యపైనే విశేషాలం మంత్రులు చర్చిస్తున్నారు. త్రివేణి లాయర్ ఆలీ ఢిల్లీవెళ్లి భారత ప్రధాని నెహ్రూ, సంస్థానాధిపతి కార్యదర్శి వి. పి. మేనన్ గార్లతో సంప్రదించి వచ్చిన పరిణామగా ఈ సమాలోచనలు ప్రారంభమైనవి.

#### డా॥ గ్రేడీ

ఇండియాలో అమెరికన్ రాయబారి డా॥ గ్రేడీ, ఆసియా దూరప్రాచ్య దేశాలకు సమితి నియమించిన ఆర్థిక సంఘసమావేశానికి ఉదకమండలానికి వెడుతూ దారిలో ఇక్కడ హైదరాబాద్‌లో భారత ప్రతినిధి మున్షీతో విందారగించి, కొంతసేపు సంభాషించాడు. (స్వ. వి.)

## డా॥ జీవరాజ్ మెహతా

న్యూఢిల్లీ, మే 30 : బరోడా ప్రధానిగా నియమింపబడిన డా॥ జీవరాజ్ మెహతాగారు రేపు ఉదయము బొంబాయికి బయలుదేరి వెళ్లెదరు. బొంబాయిలో మూడురోజులుండి వారు జూన్ 8 న బరోడా చేరెదరు. అ. ప్రె.

## ఉల్లిపాలెం కమ్యూనిస్టుల కొట్లాట

### 6 గురు కమ్యూనిస్టుల అరెస్టు

మచిలీపట్నం, మే 31 : దివితాలూకా ఉల్లిపాలెంలో యిటీవల జరిగిన కమ్యూనిస్టుల కొట్లాట సందర్భమున తప్పించుకొని తిరుగుచున్న ఆరుగురు కమ్యూనిస్టులను, పోలీసు సబిన్‌స్పెక్టరు పుల్లయ్యగారు నిన్న అరెస్టుచేసి అవనిగడ్డ జడ్జ్ కైలులో రిమాండులో నుంచిరి. వారి పేర్లు. పరుచూరు శివలింగం. చల్లపల్లి శ్రీనివాసులు, చల్లపల్లి కోటేశ్వరరావు, ప్రకాశరావు, చంద్రశేఖరయ్య, కోనేరు వెంకటసుబ్బారావు, యార్లగడ్డ సత్యనారాయణ. (స్వ. వి.)

## పెదవడ్లపూడిలో కమ్యూనిస్టు అరెస్టు

మంగళగిరి, మే 29 : ఇచ్చటి పోలీసువారు పెదవడ్లపూడి పల్లి కోట సూర్యనారాయణ అను కమ్యూనిస్టును అరెస్టు చేసి తీసుకొనివచ్చిరి. (స్వ. వి.)

## రాజమండ్రిలో 144 వ సెక్షన్

రాజమండ్రి, మే 29 : ఈ పట్టణములో బహిరంగసభలు, ఊరేగింపులు జరుపరాదని స్థానిక డిస్ట్రిక్ట్ డివిజనల్ మాజిస్ట్రేటుగారు మొన్న 144 వ సెక్షన్ అమలు జరిపిరి. ఈ ఉత్తరువులు 15 రోజులపాటు అమలులో నుండును. (స్వ. వి.)

## విజయవాడ కాన్స్టేబులు అరెస్టు

విజయవాడ, మే 31 : ప్రభుత్వ రహస్యములను కమ్యూనిస్టులకు తెలియజేయుచున్నాడని అనుమానపడి స్థానిక పోలీసులు విజయవాడ కాన్స్టేబులు నొకనిని నిన్న సాయంకాలం అరెస్టు చేసిరి.

### తూ. గోదావరి, విశాఖపట్నాల కార్మికసీటు ఉప ఎన్నిక

విజయవాడ, మే 30 : తూర్పుగోదావరి, విశాఖజిల్లాల ఫ్యాక్టరీ కార్మిక సీటునకు జరుగు ఎన్నికలలో సోషలిస్టుపార్టీ పక్షమున శ్రీ బి. ఎస్. జిన్నా ఖాన్సాహెబ్‌రావుగారు పోటీచేయుచున్నారని ఆంధ్ర రాష్ట్ర సోషలిస్టుపార్టీ కార్యదర్శి వ్రాసిరి.

## బ్రహ్మానందకొట్టారువద్ద శీఘ్ర ప్రమాదం

కర్నూలు, నిజాం సరిహద్దులో రక్షణకొరకు నియమింపబడిన మలబార్ స్పెషలు పోలీసులు ఒక జీపులో యీ నెల 28 ఉదయం సరిహద్దుప్రాంతాలలో గస్తీ తిరుగుచుండగా ఆజీపు, బ్రహ్మానందకొట్టారు గ్రామంద్వద్ద ఎదురుగా రాళ్లతో వచ్చుచున్న రెండెద్దుల బండిని ఢీకొనెను. ఒక ఎద్దుకాలు విరిగిపోయెను. ఇద్దరు పోలీసులకు బలమైన గాయములు తగిలెను. నందికొట్టారు పోలీసులు దర్యాప్తు చేయుచున్నారు. (స్వ. వి.)

## శ్రీ శ్రీ పుసులూరి రామచంద్రుడుగారు

తణుకు, మే 31 : శ్రీ పుసులూరి కోదండరామయ్యగారి అన్నగారు శ్రీ రామచంద్రుడుగారు మొన్న ఉదయం స్వర్గగమం అని తణుకులో దిగంగతులైరి.

శ్రీ తెన్నేటిరామారావు, ఆనిళ్ల నారాయణదాసు, బాపుజీనాథ ఆంధ్రగ విజయగారు కొత్తపేటలో బంధుసన్యాసి గారుగారి అన్నసంతర్పణ జూన్ 2 నుండి 10 వరకు జరుగును. ప్రతిరోజును ఉపన్యాసములు, హరికథాకాలక్షేపములు, సంగీత కచ్చేరీలు ఏర్పాటు చేయబడును.

పశ్చిమ గోదావరిజిల్లా కాంగ్రెసు కార్యకర్తల సమావేశము జూన్ నెల 4 వ నిడదవోలులో జరుగును.

## 'దేశశాంతికి గాంధీ నిర్మాణ కార్యక్రమమే శరణ్యం'

### రంగాగారి ఉద్బోధ

రాజమండ్రి, మే 30 : 450 సంవత్సరములుగా అనేకమార్లు కొనివచ్చి ఆర్జించుకున్న స్వాతంత్ర్యం నిలుపుకోలేనన్నా, ప్రస్తుతం దేశంలో ప్రబలుచున్న విచ్ఛిన్న శక్తుల అరాచకత్వములకు, దేశమును రక్షించి శాంతి నెలకొల్పలేనన్న, మహాత్ముడు జాతీయకాంగ్రెసుద్వారా మనకిచ్చిన నిర్మాణకార్యక్రమమే ఏకైక మార్గం" అని ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంస్థాధ్యక్షులు శ్రీ ఎన్. జి. రంగాగారు మొన్న సాయంకాలము యిక్కడ పట్టణకాంగ్రెసు యాజమాన్యాన జరిగిన బహిరంగసభలో ఉద్ఘాటించిరి.

రంగాగారు తమ తూర్పుగోదావరి జిల్లా సంచార కార్యక్రమంలో మొన్న సాయంకాలం యిక్కడకువచ్చిరి. వారితో జిల్లాకాంగ్రెసు అధ్యక్షులు శ్రీ పి. సత్యనారాయణరాజుగారు, కార్యదర్శి శ్రీ నీరుకొండ రామారావుగారు వున్నారు. రాజమండ్రి పట్టణకాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నరసింహారావుగారి అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. దాదాపు 15 వేలమంది ప్రజానీకం హాజరైరి.

గాంధీ జాతీయ స్మారక నిధికి విరివిగా విరాళాలు సేకరించి విజృంభిస్తే చేయుచు ఆచార్య రంగా యీలా ఉపన్యసించారు. 60 సంవత్సరముల పర్యంతంగా పూజ్య బాపూజీ, జాతీయ కాంగ్రెసు నాయకత్వాన గైతుకూలీ ప్రజలు సాగించిన స్వాతంత్ర్యపోరాటముల ఫలితంగా, నేటికి మనం స్వతంత్రులమైనాము. కాని స్వాతంత్ర్య సంప్రాప్తితోభారతదేశం అలవికాని సమస్యల చెరుగొన్నవలసివచ్చింది. దేశ విభజన ఫలితంగా ఏర్పడ్డ కాందిశీకుల సమస్య చెరుగొంటున్న సమయంలో, ఆంగ్లో అమెరికనులచే ప్రోత్సహింపబడి భారతదేశంలో ఒకభాగమైన కాశ్మీరుపై పాకిస్థాన్ ప్రాంతాలనుంచి దుండగీండ్రు సాగించుచుండిన దాడులనుండి దేశాన్ని రక్షించుకోవలసి ఉన్న సమయంలో, క్లిష్టంగావున్న అన్నవస్త్ర సమస్యల చెరుగొనవలసివచ్చిన యీ సమయంలో స్వతంత్రభారత ప్రభుత్వాన్ని నడుపుచున్న మన జాతీయనాయకులను అప్రతిష్ట పాలుచేసి, ప్రభుత్వాన్ని దౌర్జన్యపద్ధతుల ద్వారాకూలద్రోసి తమనిరంకుశశాసనాన్ని స్థాపించ ప్రయత్నించుచున్నారు కమ్యూనిస్టులు. ఈ గుర్తుశక్తుల బారినుండి కష్టార్జితి స్వాతంత్ర్యాన్ని రక్షించుకొని, లోతైన రాజకీయ స్వాతంత్ర్యముతో ఆర్థిక, సాంఘిక స్వరాజ్యమును పొందవలసియున్నది. దళగ్రామికులకు సుఖమయజీవన పద్ధతులను కల్పించవలసియున్నది. ఇట్టి ఆర్థిక, సాంఘిక విప్లవమును అహింసా పద్ధతులలో శాంతియుతంగా సాధించుటకు మహాత్ముడు 18 సూత్రాలతో నిర్మాణ కార్యక్రమమును ఇచ్చెను. బాపూజీ ఇచ్చిన యీ నిర్మాణ కార్యక్రమ జోరణులో కాక, రక్తప్రవాహములపారించి పూనుకొనినందుకనే మన మిస్సోరు పొందిన స్వరాజ్యం యింత గొందరలో వచ్చేదికాదు. నిర్మాణ కార్యక్రమ ధోరణిలో, రక్తపాతంలేకుండా శాంతి ప్రేమద్వారా స్వరాజ్యం సంపాదించ పూనుకున్నందువల్లనే యింత సత్వరంగా అది మనకు సిద్ధించింది. మన యీ నిర్మాణకార్యక్రమ ధోరణికి ప్రపంచమంతా ఆశ్చర్యం పొందింది.

నిర్మాణ కార్యక్రమంలో కుళ్లు పరిక్రమలు ప్రముఖస్థానం పొందివున్నవి. ఈ కుళ్లు పరిక్రమలద్వారా మహాత్ముడు ఆర్థిక స్వాతంత్ర్యం సంపాదించగలిగెను. ఈకుళ్లు పరిక్రమలలో చేసేటి పరిక్రమ ముఖ్యమైనది. మహాత్ముడు ఖద్దరు ప్రచారం చేయుచున్నప్పుడు పరిహసించిన వారిలో జిన్నా ఒకడు. ఖద్దరు లత్వంలోగల విప్లవాత్మక ఆర్థిక స్వాతంత్రమును గుర్తించలేకపోయాడు. అట్టి జిన్నా యీనాడు పాకిస్థాన్ అధినేతగా వుండి, ప్రస్తుతం తన నెరుగొన్న కష్ట్రసమస్య పరిష్కరించుటకు చేసేటి పరిక్రమను అభివృద్ధి పరచుట యే కర్తవ్యమని గ్రహించెను. పాకిస్థాన్ మంత్రులందరు చేసేటి సర్దలనే కట్టలకిందని, కోరెను.

గృహనిర్మాణం విషయంలో, మట్టితో యిళ్లు కట్టుకోవలసిందిగా గాంధీజీ నిర్మాణ కార్యక్రమంలో చెప్పెను. ఇనుము, సిమెంటు మొదలగువాటితో గృహనిర్మాణానికి పూనుకొనుటలో గల ఆర్థిక బాధా సత్వప్రమాదాన్ని గాంధీజీ గుర్తించెను. కాని, పాశ్చాత్యదేశాల ఆర్థిక సిద్ధాంతాలలో ఆరితేరి, మహాత్ముని నిర్మాణ కార్యక్రమంలో పొసుగని నమ్మకం లేకుండా వున్న పండిత నెహ్రూ ఈ నాడు ప్రభుత్వ నాయకత్వం వహించడంగానే, పరరాజ్యాలు సిమెంటు, ఇనుము మొదలగు గృహనిర్మాణ పరికరములకు కావలసిన యంత్రసామగ్రి సమకూర్చి యివ్వగలవని ఆశపెట్టి, యిచ్చిన నిర్మాణకార్యక్రమం తలకుట్టి, మట్టితో యిళ్లు కట్టవలసిందని ఆనెను.

## ఆసియా దూరప్రాచ్య సమితి ఆర్థికసంఘం

### అనంతశయనంగారి ఆశయం

తిరుపతి, మే 30: ఆసియా, దూరప్రాచ్యదేశాలకు ఐక్యరాజ్యసమితి వారి ఆర్థికసంఘాన్ని నియమించినది. ఆ సంఘ సమావేశం జూన్ 1 వ తేదీనుండి ఉదకమండలంలో జరగబోతున్నది. ఈ సమావేశంలో భారత ప్రతినిధి వర్గానికి సహాధ్యక్షులు, రాజ్యాంగపరిషత్తు సభ్యులూ, అయిన శ్రీ అనంతశయనంగారు అంధ్రపత్రికవిలేఖరి కలుసుకొనగా, ఈ విధముగా తెలియజేశారు:

"ఈసమావేశపు ఆశయం ప్రశంసించతగినది. ఈ సంస్థానికి చెందిన దేశాల ఆర్థిక పరిస్థితులను వృద్ధిచేయడానికి కలప్రయత్నాలేమీ చేయకుండనివున్నది. కాని నాకు ఒక భయంకలదు. విభిన్నదేశాల ఆర్థికాభివృద్ధి సంబంధించిన విషయాలు రాజకీయ భేదాలవల్ల తారుమారు కాగలవని నేను భయపడుతున్నాను. ఈ సమావేశంలో రాజకీయాలను పూర్తిగా పరిహరించవలసివున్నది.

#### ఆర్థిక సమాఖ్య

ఆసియా, దూరప్రాచ్యదేశాల ఆర్థికపరిస్థితులను పరిష్కరించటానికి ఒక్కటే పద్ధతి ప్రయత్నం జరుగుతుందని నేను అనుకుంటున్నాను. ఈదేశాలన్నిటిని ఒక ఆర్థిక సమాఖ్యగా ఏర్పరచి, ప్రతిదేశము ఆహారపదార్థాల విషయంలో స్వయం పోషకంగా ఉండేట్లుచేసి, వాటి ఆర్థికపరిస్థితులను అభివృద్ధిపరచితే ఆర్థిక కారణాలవల్ల వచ్చే యుద్ధాలు ఇకముందు రాకుండా ఉండవానికి అవకాశం ఉన్నది. ఈ సమాఖ్య స్వయంపోషకంగా ఉండగలంగులకు పరిశ్రమలకు కలిపి కుడిపదార్థాల భాగాలకునూ, యంత్రపరికరాల భాగాలకునూ చేస్తూ, తద్వారా సక్రమమైన పంపిణీ జరిగించుటం అవసరం. సమాఖ్యలో ఒక్కరయినా తింటిలేక చావకుండా చూడాలనే, దానికై తమ సర్వసంపదలనూ వినియోగిస్తామని పూనుకోవలెను.

ఈ యేర్పాటులేకాక, ప్రతి దేశమూ కూడా ఆర్థికంగా అభివృద్ధిచెందేట్లు చూడవలెను. ముడిపదార్థాలు దొరికే చోటనే పరిశ్రమలను నెలకొల్పవలెను. కోస్తా నాకా వ్యాపారాన్ని ఆదేశాలకే వదలివేయవలెను. కాని విదేశ నాకా వ్యాపారంమాత్రం సమష్టిగా నిర్వహించబడవలెను.

ఆర్థికంగా వెనుకబడివున్న దేశాలకు సహాయం చేయటానికి ఇంకొక మార్గం కూడా వున్నది. ఆదేశాల ఆర్థిక జనాభాను జనాభా తక్కువగానున్న దేశాలకు జీవించుటకు రానివ్వవలెను. ఆస్ట్రేలియా ఖండం తెల్లజాతులకు మాత్రమే అన్న పద్ధతి మారిపోయి, ఒకరికొకరు సహాయపడవలెనన్న ఆశయం పెంపొందవలెను.

అపార సంపదలుకలిగిన రత్నప్రాచ్య దేశాలకు సాయపడవలెను. యూరపుకు మార్కెట్లో పక్షకం ఉన్నట్లు ఈ ప్రాచ్య దేశాలకు మరొక పక్షకం ఉండుటం అవసరం. ఈ సమావేశం తనపనిలో కృతకృత్యం కావాలని ఆశిస్తున్నాను."

---

ప్రతిజీవునికి పుట్టుకోగం కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వముది అని అంటున్నారు కమ్యూనిస్టులు, సోషలిస్టులు. నిజమే కాని అట్టి బాధ్యతను ప్రభుత్వం పైనుంచి, వారినిదాటిపెట్టకుండా, తమకు తామే స్వయంగా కృతిని కల్పించుకుంటున్న చేతివృత్తులవారు, రైతులు యెంత ప్రశంసనీయులో అలోచించండి. కాని యిట్టి స్వయంపోషకులవిూద నమ్మకం లేదు యీ కమ్యూనిస్టులకు, సోషలిస్టులకు. వారు విప్లవ వ్యతిరేకులట. ముందు మాపు లేనివారట. ఇట్టి చేతివృత్తుల వారిని అభివృద్ధిలోకి తెచ్చుటకు మహాత్ముడు నిర్మాణ కార్యక్రమము నిచ్చెను. గ్రామములకు నిజముగా సేవకుడు మహాత్ముడో లేక యీ కమ్యూనిస్టులో ఆలోచించండి.

గాంధీజీ నిర్మాణకార్యక్రమమును కొనసాగించుటకు గాంధీ జాతీయస్మారకనిధి సమస్తం వినియోగింపబడుతుంది. నిర్మాణ కార్యక్రమమును పూర్తిగా అమలు జరుపుటకు కోట్లకొద్దీ డబ్బు కావలెను. కాని యీ డబ్బు మనప్రభుత్వం దేశానంచి తీసికొనవలసిన చాలకష్టం. అందుకని ప్రజలు తమకు తోచేటు సంతర్పణాదాయంలో కనీసం 10 రూపాయలు జాతీయ స్మారకనిధికి యిచ్చి తద్వారా నిర్మాణకార్యక్రమం కొనసాగించుటకు తోడ్పడవలెను. అని రంగాగారు చెప్పిరి.

తర్వాత రంగాగారు కమ్యూనిస్టుల, సోషలిస్టుల గురించి ప్రసంగించుచు, వీరి పేరుపు మార్క్సు అని చెప్పిరి. వీరి మిత్రులు పారిశ్రామిక కూలీలు. వీరికి చేతి పరిశ్రమలలో నమ్మకంలేదు. కమ్యూనిస్టులకు సోషలిస్టులకు ఒక్కటే తేడా. ఏదైనా యుద్ధం వస్తే కమ్యూనిస్టులు రత్నప్రాచ్య చేరుతారు. సోషలిస్టులు కాంగ్రెస్‌లోకి వచ్చేదరు. అని రంగాగారు అనిరి. గాంధీజీ స్మారకనిధికి రూ 1500 లు కనుకూలైనవని, శ్రీ నరసింహారావుగారు రంగనమస్కారాలతో సభను ముగిసె

---


## నోటీసు

బొంబాయి మూడవ లైఫ్ అస్యూరెన్సు సొసైటీ లిమిటెడ్

బొంబాయిలోని తెలుగువారికి తెలియజేయునది.

బొంబాయిలోని మూడవ లైఫ్ అస్యూరెన్సు సొసైటీ లిమిటెడ్ వారిచే సాధారణ సర్వసభ్య సమావేశము బొంబాయి, పోర్టు, కస్టమ్‌హౌసు మెహతాలోని సొసైటీ తమ్మటమ్ లో 1948 జూన్ 29-వ తేదీ మంగళవారము సా॥ 4 గం. లకు (ఎస్. టి.) సమయమున జరుగును.

1. 1947 సంవత్సరపు ఆర్థిక అంతిమాదాయ వ్యయ పట్టీలు, లాభనష్టపట్టీ పరిశీలించి, ఆమోదించుట.

2. రాబోవు సంవత్సరపు డైరెక్టరుగనున్న శ్రీ సయ్యద్ అబ్దుల్ ఖాదిర్, శ్రీ అందాలాల్ ఎస్. పరీఖ్‌గార్ల స్థానే యిద్దరు డైరెక్టరులను ఎన్నుకొనుట. వీరు తిరిగి ఎన్నికకు అర్హులైనవారు తిరిగి ఎన్నుకొనబడుటకు కోరుచున్నారు.

3. ఈ సొసైటీ ఆడిటర్లను నియమించి వారి పారితోషికమును నిర్ణయించుట.

(బోర్డువారి ఆజ్ఞమేరకు)

బొంబాయి, 29.5.1948. | జి. కె. కపూరాసు, మేనేజరు.

---

## ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే, మధురాసు

దిగువబోర్డు 'నివాసములు ఇట్టుదుకు' పెండ్లి రీనిరోనుటకు మొదట నిర్ణయించిన 7-6-1948 సోమవారమునుండి ఆపబడుతేదీ 22-6-1948 మంగళవారము వరకు 12 గంటల వరకు విస్తరించబడినది.

a. రాజమండ్రి (5 యూనిట్లు)
b. గుంటూరు (5 యూనిట్లు)
c. మచిలీపట్నం (5 యూనిట్లు)

చీఫ్ యింజనీరు.

---

## నోటీసు

తిరుమల, శ్రీ వెంకటేశ్వరస్వామివారి ఆలయముకొరకు విచ్చేయు యాత్రికులకు విజ్ఞాపన

గత ఏడాదినుండి యిప్పటివరకు వర్షములు పురివని కారణమున వగుడు తిరుపతి యనివిధవిధ తిరుమల కొండలలోని నీటికరవు తీవ్రముగా నున్నది. నీటిసప్లయి సదుపాయములు వాడాపుగా మూసివేయబడినవి. అనుక, భక్తులెల్లరు ఈ విషయమును గమనించి, మరం నీరు పుష్కలముగ లభించుదాకా, తిరుమలకు, తప్పనిసరి కాని తమ యాత్రల నిలిపి యుంచవలసిందిగా కోరబడుచున్నారు.

ఎ. జయరాం నాయుడు,
కమిషనరు.

టి. టి. దేవస్థానములు, తిరుపతి, 19-5-48

---


## వికటన్ మార్కు వక్కపొడి



50 కాసి ప్యాకెట్టు ధర రూ. 72 గ్రాము రూ. 72 నెలకు రూ 60/- నుండి రూ 100 -వరకు జీతం మీద అన్యాయపు కావలెను వికటన్ కార్యాలయము. 11-వీధి. మద్రాసు.

---

## కుష్ఠు * బొల్లి

వగైరా మేహమచ్చలు, నెత్తి, పాయిజనింగు, కాలు, గ్యాంగ్రీనుచికిత్స. క్యాన్సరుగుడ్డు చికిత్స. జి.వి. రెడ్డి, ప్రొప్రయిటరు. బి. రెడ్డి & కో. (రిజిస్టర్డు) గోపాలపురం, తూ॥గో॥జిల్లా.

---

## బహిష్టు

ఏ కారణంవల్ల 4.5 నెలలనుండి గూడ ఆగిపోయినప్పటికి, "రాజా మహిళ" మందువాడితే, వెంటనే మళ్లీ ప్రారంభమౌతుంది. నిర్దోషమైనది. ధర రు. 2-8-0 పోస్టేజి అ. 12 లు.

Calcutta Ayurved Pharmacy. (A)
151-1, Cornwallis St., CALCUTTA-6.

---

## ఆయుర్వేద యింజక్షన్లు

అఖిల భారత ఆయుర్వేదికోత్కాగ్రెసువారిచే బంగారు పతకము లివ్వబడినవి.

వివరములకు క్రింది తెలిపికొనండి.

The Appollo Pharmaceutical Works Ltd.
Pratapganj, Baroda.

---

## నాక్ రైజ్ బిళ్లలు

పేదరికము ఏరియేదెవో వాడగ్రుడు "మాగ్రిండ్రాడ్ కాంపౌండెడ్ నాక్ రైజ్" బిళ్లలు వాడండి. అవి బాగా కలిసిపోవును. పెగటు పుండుకు. 2 బిళ్లలు 10 రోజుల నీటికి సరిపోవును. ఒకటి రూపాయి పైనను ఒక కప్పుకు సరిపడును.

5000 బిళ్లల లీస్టు రు. 5/-.

వి పి వి ఉచితము.

D. DARASHAW & CO.,
24, Jambulwadi, Bombay 2.

ఫిలిప్స్ సంపూర్ణ బ్రిటిషు మేలురకపు సైకిళ్లు

ఫిలిప్స్

సొంతదార్లు ఎంతో సంతృప్తిపొందుతున్నారు



తానుఇచ్చే ఎటువంటికష్టపుపనికైనా ఇండియాదేశపు రోడ్లలో ఎట్టి ఒడిదుడుకులకైనా ఆగి "చెక్కుచెదరని వికాసంతో" పనిచేసే సైకిలు వారికి ఉన్నది. చిక్కులులేకుండా సుఖంగాను, సులభంగాను సైకిలు ప్రయాణాన్ని అనుభవించే ఫిలిప్స్ సైకిళ్ల సొంతదార్ల తరగతిలో మీరుకూడా చేరి, ఈ సంతృప్తిని పొందండి.

J. A. PHILLIPS & CO. LTD.
BIRMINGHAM • ENGLAND.

KP. 4

ఫిలిప్స్ సంపూర్ణ బ్రిటిషు మేలురకపు సైకిళ్లు



పాత్రుడుగారి బాలసంజీవిని (Regd)

పిల్లల లివర్ అండ్ స్ప్లీన్ వ్యాధులను నివారించును.

డాక్టరు పిల్లాపాపయ్యపాత్రుడుఅండ్ బ్రదర్స్

11, దక్షిణ మాడవీధి, మైలాపూరు, మదరాసు.

కుంభకోణము బ్రాంచి: 7, సారంగపాణి కోవిల, తూర్పువీధి,

తిరుచినాపల్లి బ్రాంచి: 15 పుగళియపిళ్లైవీధి, తెప్పకుళం. P.O.



క్రొత్త గిబ్స్ డెంటిఫ్రిస్

★ క్రొత్త అభివృద్ధిచేయబడిన సువాసన

★ క్రొత్త ఆకర్షకమైనటువంటియు, వాసనా వర్ణమైనటువంటియునైన డబ్బాలు

పళ్లను తోముటకు గఱుకైన పదార్థములను వాడకండి. ఇవి పంటిని అఱిగగొట్టును మరియు ఇగుళ్లకు హానికలుగజేయును నునుగువలె మృదువుగానున్న గిబ్స్ డెంటిఫ్రిస్ నూటికి నూరువంతులు సురక్షితమైనది. ఇంకేకుండ మీ నోటికి శుభ్రమైనటువంటియు. క్రొత్తదైనటువంటియునైన ఒక రుచిని ఇది గలిగించును మరియు పళ్లు కీడింపకుండ యుండుటకు ఇది సహాయపడును.

పళ్లను తళతళమని మెఱిసేటంత తెల్లగా శుభ్రపరచును!

మీ తక్కువ — పొలాకాలమువచ్చును

GD 13-33 TL

ఆకమ్మనితావి, సుఖానుభవము, పేరొందిన హిమాని ప్రాడక్టులను క్రమముతప్పకుండ వాడుచున్న ఫలితము.

★ హిమాని

స్నో & గ్లిసరైను సబ్బు

నవన అందమును పెంపుచేయును

హిమాని లిమిటెడ్ * కలకత్తా

అన్ని రకాల ప్రధాన డిస్ట్రిబ్యూటర్లు:
ఎం. కె. ఏ. అండ్ కంపెనీ, 23, వైయప్పన్ నాయకన్ వీధి, మద్రాసు.


Edited' Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No 7 Thambu Chetty St. G T Madras.

## నిజాంలో రజాకార్ల అవమానుష కృత్యాలు

### నిజాం ద్వంద్వనీతి: ప్రజలనిరాశ

పోలాపూర్, మే 29: పోలాపూర్ నుంచి ఆర్. కె. ఎస్. శర్మగారు ఈ క్రింది విధంగా వ్రాయుచున్నారు.

"నేను 10 రోజులపాటు నిజాం సంస్థానంలో పర్యటనచేసి నిన్న రాత్రి హైదరాబాదు పెయిల్లో ఢిల్లీకి వచ్చాను. గంగాపూర్ లో పెయిలు వైపాడి జరిగిన తగవాతి ఆ గ్రామవాసుల మొదటి పెయిలు ఇదే. పెయిల్లో వస్తున్నప్పుడు, వారికి రెండు వైపులా ప్రజలు నిలబడి, పెయిలు రక్షణ సైనికులకు నమస్కారాలు చేస్తూ, త్వరలో తిరుకుకూడా రక్షణ కలగగలదనే ఆశను కనపరచటం, నేను చూశాను. ఈ విషయం నిజాం సంస్థానంలో ప్రజలు రెండు అలనుటంచి పోతున్నారో తెలియజేస్తుంది. హిందువుల్లో ధనవంతులంతా యూనియన్ ప్రాంతాలకు పారిపోతున్నారు. వెనక మిగిలిపోయిన మధ్య తరగతి ప్రజలు, నిరంతరమూ సాగిపోతున్న హింసా కాండ, దోపిడి మొదలైనవాటికి గురి అవుతున్నారు.

ఈ విధంగా అత్యాచారాలను నాగించటం సంస్థానంలో ఒక నిత్యకృత్యంగా వున్నది. ఈ విషయమై యూనియన్ పత్రికలు ప్రకటించిన వాటివన్నిటినీ కాదనటమే దీని ఫలితంగా నిజాం ప్రభుత్వం పెటుకున్నది.

ఈ మధ్య పోలాపూర్ అనే గ్రామం మీదకి 500 మంది సాయుధులైన ముస్లిం గూండాలు దాడిచేశారు. అక్కడి హిందువుల ఇళ్లనూ, గడ్డివాములనూ, 400 కు పైగా వారు తగులపెట్టారు. అనేకమంది ఆ ఇళ్లలో చిక్కుకుని ఘోరంగా కాలిపోయినారు. తప్పించుకున్న అనేకమందిని గూండాలు మంటల్లోకి విసిరివేశారు. ఈ విధంగా కూడా అనేకమంది జారుగుమరణానికి గురయినారు. చివరకు ఆ గ్రామమంతటికీ ముగ్గురు ముసలమ్మలు మాత్రం మిగిలారు. 200 మందికైగా ప్రజలు మరణించారు. 7 లక్షల రూపాయలు ఆస్తి ధ్వంసంచేయబడినది.

ఈ సంఘటనల్ని అరికట్టకల్పనలని నిజాం ప్రభుత్వం ప్రకటించినదే కాని వాస్తవ న్యాయవాదులు ఈ విషయం నిజమేనని ఉద్ఘాటిస్తూ ఒక సంఘాన్ని పంపారు. అక్కడ కాలిపోయిన శవాలు, ఎముకల పుర్రెలు పోగులు నాదగ్గరున్నవి. ఇవి ఒక్కచోటనేకాక పలుచోటి దారుణాలు అనేకచోట్ల జరిగినవి. అన్నీ క్రమంగా తెలియజేస్తాను.

### రజాకార్ల స్వైరవిహారం

దేశంలో ప్రతిచోటా నైరాశ్యం ప్రబలివున్నది. హైదరాబాద్, సికింద్రాబాద్ లలోకూడా రజాకార్లు స్వచ్ఛందంగా ఆయుధాలను ధరించి పరుగులు తీస్తున్నారు. వీరికి నిజాం పోలీసులు, సైనికులు, కమ్యూనిస్టులుకూడా కొంతవరకూ తోడ్పడుతున్నారు.

### నిజాం ద్వంద్వనీతి

రజాకార్లు అంతకంతకూ బలంపెంపొందించుకుంటున్నారు. అయినప్పటికీ వీరిని ఇప్పుడు అణచివేయటం కష్టంకాగ, కాని నిజామునకు అది ఇష్టంలేదు. అటు ఒకపక్కన రజాకార్లనూ, కాశీం రజ్వీనీ ప్రోత్సహిస్తూ మరొకపక్కన లాయక్ అలీద్వారా ఢిల్లీలో సంప్రదింపులు జరుపుతున్నాడు. ఒకపక్కన బీదర్ లో ప్రతీ సర్కార్ ను స్థాపించటానికికూడా రజ్వీని ప్రోత్సహిస్తూ, మరొకపక్కన లాయక్ అలీద్వారా ఇండియాను బుజ్జగిస్తున్నాడు. ఇండియన్ యూనియన్లో నిజాం చేరటానికి కానీ, భార్గవతాయుతి ప్రభుత్వాన్ని ఇవ్వటానికికానీ, జనాభ్యక్ష నిర్ధారణజరపటానికికానీ, ఎంత మాత్రమూ ఆస్కారంలేదు.

### అధికారం ప్రజలదే

అసలు అధికారం ప్రజలదేకాని నిజాముదికాదు. ఒకవేళ నిజాముగేనని అనగ్రహించినప్పటికీ, ప్రస్తుత నిజాం మీర్ ఉస్మాన్ అలీఖాన్ కు మాత్రం ఆ అధికారం లేదని నేను రగిన సాక్ష్యాలతో, ప్రమాణాలతో బుజువు చేయగలను. నిజాం తన పరిపాలనని రాజ్యాన్ని ద్రోహంచేసి అపహరించాడు. అసలు ఏ జ్యోతిషి భారుడు బాలత్రాకాని ఉస్మానాలీకాదు. ప్రస్తుత నిజాము పినతండ్రి నిజాము మహబూబాలీఖాన్ కూ, ఒక హిందూ స్త్రీకి పుట్టాడు. మహబూబాలీ ఉస్మానాలీని యెప్పుడూ తన వద్దకు దగనివ్వక, విడిగా కింగ్ కోఠీలో వుంచాడు. 1911 లో మహబూబాలీ బంధువు ప్రభుత్వానికి ఒక ఉత్తరం వ్రాస్తూ, తన అనంతరం తన కుమారుడు సలబత్ జా (ఉస్మానాలీ కన్న తి సోదరుడు) నవాబు కావాలని తెలియజేశాడు. కాని సలబత్ జాకు విషప్రయోగం జరిగి చనిపోటం, అతని అక్క చెల్లెండ్రు కలరాతలన చనిపోయినట్లు ప్రకటన కావటం జరిగినది. సలబత్ జా సొంత తమ్ముడు బాలత్ జా ఇప్పుడు బతికివున్నాడు కాని అనేక నిర్బంధాలకింద వున్నాడు. అసలు వారసు ఇతడు. బ్రిటిష్ ప్రభుత్వం ఈ సంగతిని తెలుసుకుని అనేకసార్లు ఈ నిజామును హెచ్చరించింది. ఒకసారి ఈ హెచ్చరింపుతోనే 16 మంది యూరపియన్లకు నిజాం దగ్గర ఉద్యోగాలను ఇప్పించింది. ఇండియా ప్రభుత్వం ఒకవిచారణ సంఘాన్ని నియమిస్తే ఇన్నీ బుజువు కాగలవు.

### ప్రజల నిరాశ

సంస్థానమంతటా అశాంతి, ఘర్షణం, వ్యాపించివున్నవి. యూనియన్ ప్రభుత్వపు తంతి తిపాలా ఉద్యోగులకుకూడా రక్షణలేదు. వారికి తెగినరక్షణని ఎక్కపోతే వారు అధైర్యపడగలరు. యూనియన్ సైన్యాలు యూనియన్ పౌరుల్ని రక్షించటానికి కీలున్నప్పుడు ఇంపీరియల్ బ్యాంకు శాఖలను, తంతిలిపాలా ఆఫీసులను మాత్రం వారు ఎందుకు రక్షించకూడదు? బోలాపూర్ లోవున్న భారతసైన్యాలు సంస్థానంలో కూడా రోడ్డుమీద పెజవాడకు రాకపోకలు చేయుచున్నవి. అదేవిధంగా నాగపూర్, బెంగుళూర్ లలోని సైన్యాలు సికింద్రాబాద్, కర్నూల్ ల మీదుగా రాకపోకలు చేయగలవు. అంతే యుద్ధం ఇదిగో వస్తున్నది, అదిగో వస్తున్నదని అంటున్నారు. కాని ప్రజలకుమాత్రం తమకు విముక్తి కలుగుతుందన్న ఆశ ఏమాత్రం కానక పించటంలేదు."

## మరొక నౌకా నిర్మాణం

### సింధియా నౌకా నిర్మాణాశ్రయంలో ప్రయత్నాలు

విశాఖపట్నం, మే 29: గాంధిగ్రాం సింధియా నౌకా నిర్మాణాశ్రయంలో 8000 టన్నుల బరువుల మరొక నౌకను నిర్మించుటకుగాను అడుగు పట్రము (కీలు)ను మొన్న ఉదయం ఏర్పరచినారు. మామూలు ఆచారంప్రకారం ప్రథమమున రెండు కొబ్బరికాయలను కొట్టిరి. ఈ నౌకా నిర్మాణాశ్రయంలో నిర్మించబడిన 'జలఉష' నౌక మార్చిసెలలో జలప్రవేశ మహోత్సవము జరుపబడెను. ప్రస్తుతం 'జలప్రభ' అను నౌక నిర్మించబడుచుండెను. ఈ నౌకకు అక్టోబరు నెలలో జలప్రవేశ మహోత్సవము జరుగగలదని భావించుచున్నారు. మొన్న మూడవ నౌకకు కీలు అమర్చబడినవి. (స్వ. వి.)

### నెల్లూరుజిల్లా రాజకీయ బాధితుల సలహాసంఘ సమావేశము

నెల్లూరు, మే 23: ఈ జిల్లా రాజకీయ బాధితుల సలహా సంఘ సమావేశము జిల్లా కలెక్టరుగారి అధ్యక్షతను మొన్న జరిగెను. సలహాసంఘ సభ్యులు లేబూరు సుబ్బరామిరెడ్డి, అన్నం సుబ్బారెడ్డి, మన్నేపల్లి హనుమంతరావు గార్లు సమావేశమునకు హాజరైరి. పూర్వము కాంగ్రెసులోనుండి ప్రస్తుతం కమ్యూనిస్టు పార్టీలో నున్న రాజకీయ బాధితులకు ధనములు యివ్వవచ్చునా అన్న విషయమునుగూర్చి ప్రభుత్వముతో సంప్రదించుటకు నిర్ణయించిరి. సలహా సంఘమువారు జూన్ 4 నుండి 9 వరకు నెల్లూరు, కోవూరు, కావలి, కందుకూరు గ్రామాలలో పర్యటించి రాజకీయ బాధితుల అవస్థలను పరిశీలించుటకు నిర్ణయించిరి. (స్వ. వి.)

### తూర్పు కృష్ణా రైతుకాంగ్రెస్ కార్యకర్త సమావేశం

గుడివాడ, మే 27. తూర్పు కృష్ణా రైతు కాంగ్రెస్ కార్యకర్త సమావేశం శ్రీ కానూరి చిన వెంకటరామయ్యగారి అధ్యక్షతను నిన్న జరిగెను. ప్రస్తుత పరిస్థితులలో వ్యవసాయకూలీలకు కూలీకింద ధాన్యమును యివ్వటం కూలీలకు రైతులకు లాభదాయకమని యీ సమావేశమునారు అభిప్రాయ పడుచున్నారు. జమీందారీ రద్దు బిల్లును శాసనసభ కాంగ్రెస్, రైతు కాంగ్రెస్ సలహాలు పాటించి, అవసరమైన మార్పులూనే వెంటనే చట్టము చేయవలెను. రైతుల కనీసమున వ్యవసాయ పరికరములను విరివిగా సరఫరా చేయింపవలెను. గత సాగులో నష్టపడిన రైతులకు శిస్తు రెమిషన్ యిప్పించవలెను. అని తీర్మానించిరి.

### ద. మదరాసు ఆంధ్రసంఘం

మదరాసు, మే 30: దక్షిణ మదరాసు ఆంధ్రసంఘంవారు నిన్న ఏర్పాటుచేసిన బహిరంగసభకు సామి వెంకటాచలం చెట్టిగారు అధ్యక్షత హించిరి. టి. ప్రకాశంగారు నూతనరాజ్యాంగ విధానంగూర్చి ఉపన్యసించవలసియుండెను. కాని వారు ఉదకమండలం వెళ్లిపోయినందున పురాణపండా కామేశ్వరరావుగారు (అడ్వకేటు) ఉపన్యసించుచు, భారత ప్రభుత్వ అధ్యక్షుడు, ప్రధాని యిద్దరగూడ ప్రజలచే ఎన్నుకొనబడినవారగుటచే, యిద్దరు ఘట్టి వ్యక్తిత్వంగల నాయకులయినచో చిక్కులు రాగలవనియు, యీ ఒక్కలోపం తప్పితే నూతన రాజ్యాంగ విధానం ఇంగ్లాండు అమెరికా రాజ్యాంగ విధానములందలి మేళ్లన్ని కలిగియున్నదనియు తెలిపిరి.

## నిడదవోలు ప్రజల దుర్భరస్థితి

### అహమ్మదుల్లా ఖాన్ సాహెబుగారి విజ్ఞప్తి

నిడదవోలు, మే 28: ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సభ్యులు, నిడదవోలు అగ్నిప్రమాద సహాయసంఘ కార్యదర్శి జనాబ్ అహమ్మదుల్లా ఖాన్ సాహెబ్ గారు ఇట్లు వ్రాసిరి: ఆంధ్రరాష్ట్రములో సుమారు 25 ఏండ్లనుండి యిటీవల నిడదవోలులో సంభవించినంతటి ఘోర అగ్నిప్రమాదము సంభవించలేదు. సుమారు 400 గృహములు పూర్తిగా దహనమైపోయినవి. దాదాపు 70 లక్షల ఆస్తినష్టమైనది. నష్టపడినవారిలో బీదలే ఎక్కువమంది. వీరు నిలువనీడలేక, తినుటకు తిండిలేక అల్లాడి పోవుచున్నారు. ఈ పరిస్థితులలో రాష్ట్ర ప్రభుత్వము అగ్రమము ఒకకోటి రూపాయలను మంజూరుచేసి వీరి కష్టములను తొలగించవలెను. ఈ విషయంలో ఎం. ఎల్. ఏ. లు. తగువిధంగా సహాయంచేయవలసిందని కోరుచున్నాను. దీనికితోడు ప్రతిజిల్లా, తాలూకా, పట్టణ, కాంగ్రెస్ యువజనకాంగ్రెస్ సంఘములవారు విరాళాలు సేకరించి యీ నిస్సహాయులకు సహాయపడవలసిందని కోరుచున్నాను.

## రేపల్లె తాలూకా వ్యవసాయ కూలీ మహాసభ

### కూలీలు ఐక్యతతోనుండాలని ఉద్బోధ

రేపల్లె, మే 27: రేపల్లె తాలూకా వ్యవసాయకూలీ మహాసభ శ్రీ పి. అంజయ్యగారి అధ్యక్షతను మొన్న యిక్కడ జరిగెను. శ్రీ వి. సి. కేశవరావుగారు ప్రారంభించుచు వ్యవసాయ కూలీలు మొత్తం దేశ జనాభాలో 75 వంతులు ఉన్నారని చెప్పిరి. అయితే వీరిసంఖ్య యంత ఎక్కువైనప్పటికీ వీరి ఆర్థిక, సాంఘిక, రాజకీయస్థితి చాల ఎనుకపడియున్నది. వీరి ఆర్థికస్థితి బాగు పడవలసినవ్రతి వ్యవసాయకూలీ కుటుంబమునకు 5 ఎం. తప్పనిసరిగా ఉండవలెను. లేదా గుమినంతను జాతీయంచేసి తద్వారా వారి ఆర్థిక స్థితిని చక్కచేయవలెను. ప్రభుత్వం పథకములలో పనిచేయు కార్మికులకు ఎక్కువ సౌకర్యములు కలిగించుచున్నదే కాని వ్యవసాయకూలీ స్థితిగతులను తల కెక్కించుకొనుటలేదు. ప్రభుత్వమేదో చేయునని వ్యవసాయ కూలీలు కాలమును వృథాచేయకుండా తమ హక్కులకొరకు ఆందోళన చేయవలెను. కూలీల సంఘమును విచ్ఛిన్నము చేయు ప్రయత్నించుగారి మోసములో చిక్కుకొనకుండా కూలీలు వ్యవసాయకూలీ యూనియన్ను బలపరచవలెను. దేశములో కూలీ రాజ్యము స్థాపింపబడు వరకు కూలీలు నిద్రపోరాదు. అధ్యక్షులు ప్రసంగించుచు వ్యవసాయకూలీలు స్వార్థపరుల మోసములో పడకుండా తమ హక్కులకొరకు ఆందోళనచేయవలెనని చెప్పిరి. వ్యవసాయ కూలీలు సాగుచేయుచున్న బంజరుభూములను వారికితప్ప ఇంకొకరికివ్వరాదు. వ్యవసాయ కూలీలఅప్పు నివారణచట్టమును వెంటనే అమలుజరుపవలెను. వ్యవసాయ కూలీల బాల బాలికలకు ఉచిత నిర్బంధ విద్యను చెప్పించవలెను అని తీర్మానించిరి. కొత్త సంవత్సరమునకు అధ్యక్షులుగా ఎం. కోటయ్యనాయుడు, కార్యదర్శిగా జి. కోటయ్య, కోశాధిపతిగా టి. జోసఫ్ గార్లు ఎన్నికైరి.

### చీరాల హైస్కూలు పూర్వ విద్యార్థి సంఘ వార్షికోత్సవం

చీరాల, మే 28: స్థానిక హైస్కూలు పూర్వవిద్యార్థి సంఘ వార్షికోత్సవము డా॥ బి. మణ్మగేశ్వర రావుగారి అధ్యక్షతను మొన్న జరిగెను. శ్రీ ఎం. దేవసహాయం (సబ్ రిజిస్ట్రారు) గారు ప్రారంభించిరి. పూర్వ విద్యార్థులు వారి వార్షిక సమావేశమును బోర్డు హైస్కూలు ఆవరణలో జరుపుకొనుటకు అడ్డె యివ్వమని నిరసుంటూరు, బిల్లాబోర్డు స్పెషలాఫీసరుగారి చర్యను నిరసించుచు తీర్మానించిరి. స్థానికబోర్డు హైస్కూలును మునిసిపాల్టీ పరంచేసి, పూర్వ ఉపాధ్యాయ వర్గమునే తిరిగి నియమించేయవలసిందని ప్రభుత్వమును కోరుచూ తీర్మానించిరి. కొత్త సంవత్సరమునకు అధ్యక్షులుగా డి. సుబ్బయ్య, కార్యదర్శిగా ఆర్. రామచంద్రరావుగార్లు ఎన్నికైరి. స్వ. వి.

### గుంటూరులో హోమ్‌గార్డులు

గుంటూరుజిల్లాలో హోంగార్డు దళములను ఏర్పరచుటకు యీ నెల 27 న జిల్లా కలెక్టరు దొరైరాజ్, బి. కళ్యాణరావు (డి. ఎస్. పి.), మంతెన వెంకట్రాజు (ఎం. ఎల్. ఏ); కా సుబ్రహ్మణ్యంపంతులు (ఎం ఎల్. ఏ), ఎ. సుబ్బారాయుడు, డా॥ వి. హనుమంతరావుగార్లతో ఒక ఉపసంఘము ఏర్పాటు చేయబడినది.


ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్

ప్రకటన

ప్రజలకును, బ్యాంకు కాతాదారులకును యిందుమూలమున తెలియపరచునదేమనగా, సేవింగ్స్ బ్యాంక్ డిపాజిట్ల విషయములో, దిగువ మార్పులు 1948 జులై 1-వ తేదినుండి అమలులోనికి వచ్చును.

1. సేవింగ్సుబ్యాంక్ అకౌంటు తెరచుటకు కనీసమొత్తము రు. 5/-ల నుండి రు. 25/-లకు హెచ్చింపబడినది. నిలవలో వుండవలసిన కనీసమొత్తము రు. 5/-ల నుండి రు. 10/- లకు హెచ్చింపబడినది.

2. సేవింగ్సుబ్యాంక్ అకౌంటులో వడ్డీ అనుమతింపబడు గరిష్ఠమొత్తము రు. 10,000/-ల నుండి రు. 20,000/- లకు హెచ్చింపబడినది.

3. ఒక క్యాలెండరు వారములో విత్‌డ్రా చేసికొనదగిన మొత్తము రు. 350/-ల నుండి రు. 500/- లకు హెచ్చింపబడినది.

4. అర్థ సం॥లో ఆర్జించిన కనీస వడ్డీ నాలుగు అణాలు అయినయెడల దిన సరి నిలవలమీద ఇప్పటివలె రు. 5/-ఈ దాని గుణకారముల మొత్తములకు బదులు రు. 10/- దాని గుణకారముల మొత్తములకు వడ్డీ అనుమతింపబడును.

(బోర్డువారి అనుమతిని)

ఇండియన్ బ్యాంక్ బిల్డింగ్సు, మదరాసు, 29—5—1948.

ఎన్. గోపాల అయ్యర్, కార్యదర్శి.



మూలవ్యాధి

"బిల్‌బర్డ్ పైల్‌గాన్" అన్నిరకముల మూలవ్యాధికి, రక్తస్రావముతో గాని లేకుండ గాని, ఎంతకాలమునుండి యున్నదైనా, అరంభదశలోనైనా, లోపలిది గాని బైటిది గాని. ఎటువంటిస్థితిలో వున్నను దానికి శాశ్వత చికిత్స యని సర్వదా అంగీకరింపబడిన అత్యద్భుతమైనమందు. దీనిని లోపలికి నివేశించవలెను. ఒక్కమోతాదే యింద్రజాలంవలె పనిచేయును. అది అన్నివిధముల నొప్పులను, దురదను, మంటను, చురుకును, చీము, నెత్తురు కారుట వెంటనే ఆపును. దీనిని మూడురోజులు వాడినంతనే ఎంత కఠినమైన మూలవ్యాధి, భగంధరమునైనను కుదుర్చును. అమోఘమైన ఈ "బిల్‌బర్డ్ పైల్‌గాన్" చికిత్సను వెంటనే ప్రారంభించి ఈ దుష్టవ్యాధినుండి శాశ్వతంగా విముక్తి చెందుము. వేనకు వేలమంది వాడి గుణమును పొందియున్నారు. ఈ మందు తప్పక పనిచేయును. ఖరీదు రు 10/- లు. పోస్టేజి 12 అణాలు పెద్ద కమిస్టు లందరివద్దను దొరకును.

ఏజెంట్లు: అప్పా అండ్ కో., 286, చైనాబజారు రోడు, మదరాసు.



రాబిన్‌సన్స్ పేటెంట్ బార్లీ

పరతంత్రతనుండి ప్రసిద్ధికెక్కింది

ఇప్పటికిని అతిశ్రేష్ఠమైనది

★

దిగుమతి నియమాలవల్ల సరుకు మితముగా మాత్రమే లభిస్తుంది

★

అట్లాంటిస్ (ఈస్ట్) లిమిటెడ్, 20/1 చెట్లా రోడ్డు, కలకత్తా.



అన్నిరకముల నోటిపుగాకు, పాకమసాల, మా పేరొందిన

"దిల్ మోహనీ జార్దా & పాన్ బహార్"

కావలసివచ్చినప్పుడు ఎల్లప్పుడు మమ్ము జ్ఞాపకముంచుకొనండి.

MATHU RAM BENI RAM Ltd.,
Post Box No. 11, Benares.

ఫ్రీ శాంపిల్సుకు, ధరల జాబితాకు వ్రాయండి. జాబులు ఇంగ్లీషులో వ్రాయవలెను.

బ్రాంచీలు: కలకత్తా — బొంబాయి — రంగూను.



ఆంధ్రవాఙ్మయచరిత్ర

కర్త: కళాప్రపూర్ణ కీ॥ శే॥ కాశీనాథుని నాగేశ్వరరావుగారు

సరికొత్తపద్ధతిని, సంగ్రహరూపంలో నడిచిన సమగ్రసమీక్ష
వైయ్యాకరణ వాఙ్మయ చరిత్రకూ విశుద్ధదర్పణం
పాతచరిత్రల నన్నిటినీ అవలోచనచేసి, సరిగా సమన్వయించి
క్రోడీకరించిన సిసలయిన చరిత్ర.

శాసనాలలోనూ వాటిలోనూ అస్వతంత్రరూపంలో ఉండిఉండి, నన్నయ ధర్మమా అని ఒక్క ఊపున దివ్యాకారంతో బైటపడి, నానాటికి నవనవోజ్జ్వలంగా వికసించిన మన వాఙ్మయం పోయిన నలుబొడవులకు పొడవితో చూపెట్టజాలిన ఉత్తమోత్తమగ్రంథము.

వెల 2 రూపాయలు. తపాలాఖర్చులు 0—6—0.

అంధ్రగ్రంథమాల, పో. బా. 212, మదరాసు.